నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
## గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 28 నవంబర్ 2025 పేజీలు 11





### హైడ్రా కూల్చివేతలతో
# కూకట్‌పల్లిలో ఉద్రిక్తత

- నల్ల చెరువు పక్కన నిరుపేదల ఇండ్లను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు
- రోడ్ల పైనే నిరుపేదల బతుకులు ప్రత్యామ్నాయ చూపాలని గగ్గోలు



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని నల్ల చెరువు పక్కన గత 50 ,60 సంవత్సరాల నుంచి నివసిస్తున్న పేదలు దళితులు వారి ఇండ్లను కూల్చివేస్తున్న హైడ్రాధికారులను అడ్డుకన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూలిపోవడం దారుణమన్నారు. మాకు కొంత సమయం ఇవ్వాలని అవకాశం కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నల్లచెరువు పక్కన నివసిస్తున్న దళిత కుటుంబాలను హైడ్రా కూల్చి వేస్తున్నారు. అక్కడున్న బాధితులు మాట్లాడుతూ గత 50, 60 సంవత్సరాల నుండి ఇక్కడ నివసిస్తున్నామని, మా తాత ముత్తాతల నుండి వస్తున్న ఆస్తి అని, మేము ఎవరి భూమి కబ్జా చేయలేదని, ఇది మా పొలం అంటూ నిరసన తెలియజేశారు... సంవత్సరం క్రిందట సిబ్బంది... హైడ్రా భయంతో బుచ్చమ్మ అనే మహిళ ఉరి వేసుకుని చనిపోయిందని, అదేవిధంగా మేము కూడా చనిపోవాలా అంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.... హైడ్రా వచ్చి మా ఇండ్లను కూల్చివేస్తే మేము చావడానికైనా మహిళలు సిద్ధమంటున్నారు.

### నీటి వృథాకు చెక్..
# ప్రతి చుక్కకూ లెక్క!




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఎండీ అశోక్ రెడ్డి గురువారం రోజున ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్ లతో వాటర్ ఆడిట్ పై ట్రాన్స్‌మిషన్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో.. పూణే కు చెందిన కన్సల్టెన్సీ ఏజెన్సీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వాటర్ వర్క్స్ సంస్థలు సరఫరా చేస్తున్న నీటిలో కొంతమేరకు వరకు నాన్ రెవెన్యూ వాటర్ గా లెక్కలోకి రాకుండా పోతుందని, ఇలా లెక్కలోకి రాకుండా పోతున్న నీటిని ఆరికట్టేందుకు ఆ సంస్థ డీపీఆర్ రూపొందించిందని ఆ సంస్థ ప్రతినిధులు అన్నారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా లెక్కలోకి రాకుండా పోతున్న నీటిని ఆరికట్టడంతో పాటు ఆ నీటిని రెవెన్యూగా మార్చవచ్చని తెలిపారు. అలాగే నీటి ఆడిటింగ్ చేయవచ్చు అని చెప్పారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ... జలమండలిలో వాటర్ ఆడిట్ ను ప్రారంభించామని.. రిజర్వాయర్ల నుంచి సరఫరా చేస్తున్న ప్రతి చుక్కనూ లెక్క కట్టేలాగా ఫ్లో మీటర్ ను పెట్టి, చివరి వినియోగదారుని వద్ద కూడా మీటర్ రీడింగ్ సరిపోయేలా లెక్క కడితే ట్రాన్స్ మిషన్ లాస్ తెలుస్తాయని అన్నారు. దాని ద్వారా వృథాగా పోతున్న నీటిని గుర్తించి దాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకునే వెసుబాటు ఉంటుందని ఎండీ వివరించారు. నీటి సరఫరా వ్యవస్థలో జరిగే నష్టాలను తగ్గించడం, పర్యవేక్షించడం, నియంత్రించడం.. అలాగే నీటి నాణ్యత, అన్ని ప్రాంతాలకు సమతుల్యంతో నీటి పంపిణీని సోర్స్ నుంచి చివరి వినియోగదారుని వద్ద రియల్ టైమ్ ఆధారంగా రా–వాటర్ పంపింగ్ స్టేషన్ లు, నీటి శుద్ధి కేంద్రాలు, శుద్ధి చేసిన నీటి సరఫరా వాటర్ పంపింగ్ స్టేషన్ లు , ట్రాన్స్‌మిషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ లైన్లు, రిజర్వాయర్ల పర్యవేక్షించడానికి రూపొందించిన ఈ టెక్నాలజీని ఇప్పటికే ఉన్న స్కాడా ఇంటిగ్రేషన్ చేయడానికి సాధ్యాసాధ్యాలను అధ్యనం చేయమని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ట్రాన్స్‌మిషన్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు బ్రిజేష్, కిరణ్ కుమార్, జిఎంలు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్ అభివృద్ధికి రూ. 3 కోట్లు

- పలు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- అధికారులతో సమీక్ష.. పనుల్లో వేగం పెంచాలని ఆదేశం




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): బంజా రాహిల్స్ డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల కోసం మంజూరైన రూ. 3 కోట్ల విలువైన పనులకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గురు వారం శంకుస్థాపన చేశారు. డివిజన్ పరిధిలోని ఎన్.బి.టి నగర్, వెంగల్ రావు బిల్డింగ్, మిథిలా నగర్ ప్రాంతాల్లో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా మేయర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బంజారాహిల్స్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోం దని ఆమె పేర్కొన్నారు. శంకుస్థాపన అనంతరం మేయర్ తన క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ప్రస్తుతం ప్రారంబి ంచిన పనులతో పాటు, ఇప్పటికే ప్రగతిలో ఉన్న పనులను యుద్ధ ప్రాతిప దికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు.

# ఫిల్మ్‌నగర్‌లో 'మోడల్ ఫుట్‌పాత్'కు శ్రీకారం... రూ. 1.68 కోట్లతో పనులు షురూ!

● సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారైన పేవర్ బ్లాకుల వినియోగం ● అంధులు, వృద్ధుల కోసం ప్రత్యేకమైన టాక్టైల్ పేవర్లు




హైదరాబాద్ మేజర్ న్యూస్( సిటీ ప్రతినిధి): నగరంలో పాదచారుల భద్రతకు పెద్దపీట వేస్తూ, వీధులను సుందరంగా తీర్చిదిద్దే దిశగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరో వినూత్న ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. జూబ్లీహిల్స్‌లోని ఫిల్మ్‌నగర్ ప్రాంతంలో అత్యాధునిక హంగులతో 'మోడల్ ఫుట్‌పాత్' అభివృద్ధి పనులను ప్రారంభించింది. ఖైరతాబాద్ జోన్, సర్కిల్-18 పరిధిలో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు కోసం రూ. 1 కోటి 68 లక్షలను కేటాయించారు. రాబోయే 4 నెలల్లో ఈ పనులను పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.**ప్రాజెక్ట్ విస్తీర్ణం - స్వరూపం:** రామానాయుడు స్టూడియో (రోడ్ నెం. 79/82 జంక్షన్) నుండి బివిబి జంక్షన్, సివిఆర్ ఛానల్ మీదుగా రోడ్ నెం. 82 వరకు పాదచారుల రద్దీ ఎక్కువగా ఉండే 1500 మీటర్ల మార్గాన్ని ఈ ప్రాజెక్టులో అభివృద్ధి చేయనున్నారు.లి ఎడమ వైపు : 1000 మీటర్లు లి కుడి వైపు : 500 మీటర్లు ప్లాస్టిక్ వ్యర్థాలతో పేవర్ బ్లాకులు :పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఈ ఫుట్‌పాత్ నిర్మాణంలో **ప్లాస్టిక్ పేవర్ బ్లాకులను వినియోగిస్తున్నారు. వీటి విశేషాలు:** లి సుమారు 65%-%70% సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేసి వీటిని తయారు చేస్తారు.
లి సాధారణ కాంక్రీట్ పేవర్ల మాదిరిగానే ఇవి దృఢత్వాన్ని కలిగి ఉంటాయి (35 %వీఖ% కంప్రెషన్ బలం).లి జిగ్-జాగ్ ప్యాటర్న్‌లో (225 %ఎఎ ఐ 112 ఎఎ ఐ 50 ఎఎ%) వీటిని అమర్చుతారు. **సోలార్ రూఫ్ - విద్యుత్ తేదా:** ఈ ప్రాజెక్టులో ప్రధాన ఆకర్షణ సోలార్ గ్రిడ్. ఫుట్‌పాత్ పైభాగంలో 8%-%10 అడుగుల ఎత్తులో సోలార్



పందిరిని (%=శీశీట-శీజూ%) ఏర్పాటు చేయనున్నారు. **సామర్థ్యం: 10 %ఎఔజూ** 600ఔజూ% రేటెడ్ సోలార్ మాడ్యూల్స్ మరియు 10 %ఎఔ% గ్రిడ్-టైడ్ ఇన్వర్టర్‌ను వినియోగిస్తారు. ఇది పాదచారులకు నీడను ఇవ్వడమే కాకుండా, సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది.**దివ్యాంగులకు బాసట:** ఈ ఫుట్‌పాత్‌ను అందరికీ అనుకూలంగా ఉండేలా డిజైన్ చేశారు. దృష్టిలోపం ఉన్నవారు, వృద్ధులు సులభంగా నడిచేందుకు వీలుగా స్పర్శ ద్వారా మార్గాన్ని గుర్తించే 'టాక్టైల్ పేవర్‌లు' మరియు గైడ్ బార్లను ఏర్పాటు చేయనున్నారు.

# జ్యువెల్లర్స్-ఎలక్ట్రానిక్స్ దుకాణాల యాజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన నార్త్ జోన్ డి.సి.పి. ఎస్.రశ్మి పెరుమల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నార్త్ జోన్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ జోన్ పరిధిలోని జ్యువెల్లర్స్ దుకాణాలు,ఎలక్ట్రానిక్స్ గూడ్స్ దుకాణాల యాజమానులతో,మేనేజర్లతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల యాజమానులు,మేనేజర్లు తమ దుకాణాల్లో సెక్యూరిటీపట్ల పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని,జ్యువెల్లర్స్ దుకాణాదారులు గుర్తు తెలియని వ్యక్తులు తీసుకువచ్చిన బంగారు అభరణాలను కొనుగోలు చేయవద్దని,కొందరు చైన్ స్నాచింగ్,దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు ఉంటారని,వారి వ్యక్తిగత వివరాలనుకూడ పూర్తిగా సేకరించుకోవాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులను దుకాణాల్లో చేర్చుకుంటే, ఆకస్మాత్తుగా దుకాణాలకే కన్నేం వేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నందున,పూర్తి నమ్మకం ఉన్న వ్యక్తులను తమ దుకాణాల్లో నియమించుకోవాలని ఆమె సూచించారు. సేల్స్‌మేన్స్,డెలివరీ పర్సన్స్,సెక్యూరిటీ గార్డు,టెక్నిషియన్ల వ్యక్తిగత వివరాలనుకూడా తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జోన్ పరిధిలోని ఏ.సి.పి.లు,50కిపైగా దుకాణాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు "షేర్ ద విజన్" చేయూత

## 200 మంది బాధితులకు రూ. 8 లక్షల విలువైన నిత్యావసర సరుకులు అందజేత




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): సొంతంగా కదలలేని మెదలలేని దయనీయ స్థితిలో ఉన్న కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు దాతల చేయూత అవసరమని సేవా సంస్థ అధ్యక్షుడు నారాయణరావు అన్నారు. షేర్ ద విజన్ సంస్థ ఆధ్వర్యంలో 200 మంది కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రూ. 8 లక్షలు విలువైన బియ్యం నిత్యవసర సరుకులను ఆయన చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. సైదాబాద్ లోని వినాయక నగర్ కమ్యూనిటీ హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణ రావు మాట్లాడుతూ... మానవత్వంతో స్పందించే మనసున్న తన మిత్ర బృందంతో కలిసి షేర్ ద విజన్ సంస్థను ప్రారంభించి కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనాధ విద్యార్థులు చదువు కొనసాగించేందుకు, వృద్ధాశ్రమాలకు, మానసిక దివ్యాంగులకు, నిరాశ్రయులైన నిరుపేదలకు జీవనానికి అవసరమైన నిత్యవసర సరుకులను, దుప్పట్లను, వస్త్రాలను పంపిణీ చేస్తున్నామని వివరించారు. జన్యు సంబంధమైన సమస్యతో కండరాల క్షీణత వ్యాధికి గురైన వారు ఒకరి సహకారం లేనిదే కాలు సైతం కదిలించలేని, సొంతంగా చేతితో ఆహారం తినలేని దయనీయమైన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధికి చికిత్స లేకపోవడం, వ్యాధిని నిరోధించే బలమైన పోషకాహారం కొనుగోలు చేసే శక్తి పేదలకు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కుటుంబాలను ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని కోరారు. తెలంగాణ మస్క్యులర్ డిస్ట్రోఫీ బాధితుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ, బాధితులకు నెలకు రూ:15,000 పింఛను పించను మంజూరు చేయాలని, కేర్ టేకర్ లను నియమించాలని, తమకు సానుభూతి కాదు, సహకారం కావాలని ప్రభుత్వాన్ని కోరారు. షేర్ ద విజన్ సంస్థ కోశాధికారి పాల్ సద్గుణ రావు, ఐఎస్ సదన్ పోలీస్ ఎస్ఐ పృథ్వీరాజ్, యాకత్ పుర ప్రాంత భాజపా నాయకుడు వీరేందర్ యాదవ్, మస్క్యులర్ డిస్ట్రోఫీ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ ప్రధాన కరవికుమార్ రవికుమార్, వినోద్ కుమార్ సతీష్ చంద్ర శివకుమార్ రమేష్ యాదవ్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు సర్టిఫికెట్లను అందజేసిన సి.ఏ.ఆర్.హెడ్‌క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పురానీహవేలీలోగల సాత నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో సౌత్ జోన్ డి.సి.పి.తోకల్సి సి.ఏ.ఆర్.హెడ్ క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి ప్రత్యేకంగా శిక్షణ పూర్తి చేసుకున్న 4340 మంది వాలంటీర్లకు ప్రత్యేకంగా సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ప్రజా రక్షణే లక్ష్యంగా దేశ రక్షణలో పౌరుల భాగస్వామ్యం,విపత్తులను ఏదుర్కొనేందుకు వీలుగా 1977 నుంచి పురానీహవేలీలోని పాత పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పౌర రక్షణ శిక్షణా సంస్థ (సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) పనిచేస్తోంది. విదేశీ దురాక్రమణలు,ప్రస్తుత సరిహద్దు పరిస్థితులు,ప్రకృతి వైఫరీత్యాలు,ఉగ్రవాద బెదిరింపుల నేపథ్యంలో పౌర రక్షణపై ప్రజలకు విస్తృత స్థాయిలో శిక్షణ ఇవ్వడం అత్యవసరమని సంస్థ భావిస్తోంది. ఈ సంస్థ 1968లో స్థాపించబడిందని, తెలంగాణ,పొరుగు రాష్ట్రాలనుంచి 18నుంచి 45 సంవత్సరాల వయస్సు,కనీసం 10వ తరగతి విద్యార్హత కలిగిన వాలంటీర్లకు శిక్షణ ఇస్తుంది. 5 రోజులపాటు జరిగే ఈ ప్రాథమిక శిక్షణలో అగ్నిమాపకం,అత్యవసర రెస్క్యూ,ప్రథమ చికిత్స,ఏయిర్ రైడ్స్,పేలుడు పదార్థాలు, నైతిక విలువలువంటి అంశాలపై నిపుణులు తగిన శిక్షణ ఇస్తారు. సిటీ సెక్యూరిటీ వింగ్‌కి చెందిన బాంబ్ స్క్వాడ్,డి.సి.పి.హెడ్‌క్వార్టర్స్ నియంత్రణలోని ప్రభుత్వ పోలీస్ డాక్టర్,అగ్నిమాపక శాఖాధికారులు శిక్షణను అందిస్తున్నారు. జూన్,2014నుంచి ఇప్పటివరకు మొత్తం 4340 మంది వాలంటీర్లకు సంస్థ ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. ఈ సంస్థలో శిక్షణ పొందిన వాలంటీర్లు యుద్ధాలు,ప్రకృతి వైఫరీత్యాల సమయంలో ప్రాణాలను,ఆస్తులను రక్షించడంలో, ప్రజల్లో ధైర్యాన్ని నింపడంలో కీలక పాత్రను పోషిస్తుంది. శిక్షణ పూర్తి చేసిన వాలంటీర్లకు గురువారం డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి చేతులమీదుగా సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. అనంతరం డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ కొన్ని దేశాల్లో సైనిక సేవ తప్పనిసరిగ్గా చేయడం వల్ల పౌరులు అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉంటారని,ఈ విధానం మనదేశంలోకూడా అనుసరించడంవల్ల దేశానికి అదనపు బలం చేకూరుతుందన్నారు. పౌర రక్షణ శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరి బాధ్యత పెరిగిందని,వారందరికి పోలీస్ శాఖ తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.సి.పి. షేక్ జహంగీర్,అసిస్టెంట్ డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసర్ కె. విజయకుమార్‌తోపాటు సవిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.అత్యవసర సమయంలో దేశానికి సేవ చేయడానికి ముందుకువచ్చి.పౌర రక్షణ శిక్షణను పొందాలని సంస్థ కోరింది. ఆసక్తిగల అభ్యర్థులు సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్,పురానీహవేలి, హైదరాబాద్,ఫోన్ 8712589153 అనే నెంబర్‌ను సంప్రదించాలని డిప్యూటీ కంట్రోలర్,సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్,హైదరాబాద్ వారిని సంప్రదించాలని సంస్థవారు కోరారు.

# ఆదర్శ్ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తును ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తును ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గురువారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యే %జణా% నిధుల నుంచి రూ.5,00,000/- (ఐదు లక్షలు) కాలనీ అసోసియేషన్, కాలనీవాసులు, దాతల సహకారంతో మొత్తం రూ.6,50,000/- వ్యయంతో నిర్మించిన ఈ కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి వచ్చిన సందర్భంగా కాలనీవాసులు ఆనందం వ్యక్తమైంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ "ఆదర్శ్ నగర్ కాలనీ ప్రజల అభ్యర్ధన మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సీడీపీ నిధుల నుంచి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశాం. భవనం వేగవంతంగా పూర్తవటం సంతోషకరం.



కాలనీ అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగపడుతుంది" అని తెలిపారు. సమావేశాలు, వినాయక వ్రతాలు, పుట్టినరోజులు, చిన్న పెద్ద కార్యక్రమాలకు ఈ హాల్ సమర్ధవంతంగా ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని మౌలిక వసతులు ఇప్పటికే కల్పించామని, ఆదర్శ్ నగర్ ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ "శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గాంధీ చేసిన కృషి అపరమని, ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని అన్నారు. భవిష్యత్తులో కూడా కాలనీ సమస్యల పరిష్కారానికి నేను, ఎమ్మెల్యే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాము" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, డివిజన్ జనరల్ సెక్రటరీ రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు రమణ మూర్తి, ఆదర్శ్ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జి.వి.రావు, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్, జాయింట్ సెక్రటరీ మోహనరావు, బాలన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీ నాయుడు, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, ట్రెజరర్ శిద్దేశ్వర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు వర్గీస్, నాగేశ్వర్ రావు, ప్రసాద్, రామకృష్ణ, శ్రీనివాస్ రావు, విజేందర్ రెడ్డి, మహేష్, బాపిరాజు, మూర్తి, వరప్రసాద్, రజినీకాంత్, స్థానిక వాసులు సుభాష్, రమేష్, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ రావునగర్ - నేరేడ్ మెట్ 100 అడుగుల రోడ్డును

# మాస్టర్ ప్లాన్ నుండి డి-నోటిఫికేషన్ చేయండి

### ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డికి..కాలనీ వాసులు వినతి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లో ఏఎస్ రావునగర్ నుండి నేరేడ్ మెట్ వరకు ప్రతిపాదించిన 100 అడుగుల రోడ్డుతో కాలనీలో దాదాపు 450 కుటుంబాలు ప్రభావితమవుతున్నందున, ఈ రోడ్డును మాస్టర్ ప్లాన్ నుండి డి-నోటిఫికేషన్ చేయాలని వినాయక్ నగర్ డివిజన్‌లోని కాకతీయ నగర్ (సౌత్%-%ఈస్ట్) కాలనీ వాసులు కోరారు. ఈ మేరకు గురువారం వారు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకం గా కలిసి తమ సమస్యలను ఆయనకు వివ రించారు. హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లో ఏఎ స్ రావు నగర్ నుండి నేరేడ్ మెట్ వరకు ప్రతిపాదించిన 100 అడుగుల రోడ్డుతో కాల నీలో దాదాపు 450 కుటుంబాలు తమ ఆస్తు లు కోల్పోయి నష్టపోతాయని, ఈ రోడ్డును మాస్టర్ ప్లాన్ నుండి డి-నోటిఫికేషన్ చేయా లని కాలనీ వాసులు, ఎమ్మెల్యేని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సమ స్యపై తాను గతంలో అసెంబ్లీలో కూడా గళ మెత్తానని చెప్పారు. అలాగే హెచ్ఎండిఏ అధికారులకు ఇప్పటికే పలు లేఖలు రాసి ఈ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకో వాలని కోరినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా మల్కాజిగిరి నియోజక వర్గంలోని గౌతంనగర్ డివిజన్ మీర్జాలగూడ, మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని కౌకూర్ ప్రాంతా ల్లో కూడా హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లోని కొన్ని సర్వే నెంబర్లను డి-నోటిఫికేషన్ చేయా ల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ విషయంపై మళ్ళీ తాను, మరోమారు హెచ్ఎండిఏ, రెవెన్యూ అధికా రులతో మాట్లాడి ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా సమస్యను పరిష్కరించేం దుకు కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు బద్దం పరశురాంరెడ్డి,గుత్తి రాంచందర్, హేమంత్ పటేల్, తులసి సురేష్, కాలనీవా సులు దశరథ్, శ్రీహరి, దయానంద్, మోహన్, కుమార్, సత్యనారాయణ, ప్రసాద్ రాజు, బాలకృష్ణ, ఎమ్మార్ శీను పాల్గొన్నారు.

# అభినందన




వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో ఉన్న 'గరుడ' కేఫ్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులు కొల్లి లక్ష్మణ్‌రావు తదితరులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, పార్టీ నాయకులు చిలకల వెంకటేశ్వరరావు, కిషోర్ తదితరులుపాల్గొన్నారు. వెంగళ రావునగర్, మేజర్‌న్యూస్:

## మధురానగర్ నాగలక్ష్మీ అమ్మవారికి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పూజలు





వెంగళరావునగర్, మేజర్ న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో ఉన్న శ్రీ నాగలక్ష్మి దేవి పుట్ట ఆలయంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కొలువుదీరిన సుబ్రహ్మణ్య స్వామికి పాలతో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, ఆలయ అర్చకులు సతీష్ శర్మ, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు చిలకల వెంకటేశ్వరరావు, సోమ పటేల్, వినయ్, గొంటి సాయి యాదవ్, యూసుఫ్‌గూడ కంటెస్టెడ్ కార్పొరేటర్ సాయినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అందక- సినిమా పోస్టర్ ఆవిష్కరణ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చిక్కడపల్లి సిటీ సెంటర్ లైబ్రరీలో అందక-మూవీ పోస్టర్ రిలీజ్ చేసిన విద్యార్థి నాయకులు దర్శకుడు దేవరాజ్ మాట్లాడుతూ అంధక మూవీ ఈ నెల 28 వ తేదీన( నేడు) థియేటర్ లో విడుదల అవుతుంది.. ఈ సినిమా రచన అండ్ దర్శకత్వం దేవరాజ్ పెద్దింటి చేశారు దేవరాజు గారు డైలీ సిటీ సెంటర్ లైబ్రరీకి వచ్చి ఈ సినిమా కథను రాయడం జరిగిందని సామాజిక నేపథ్యంలో తీసిన ఈ సినిమాను అందరూ చూసి ప్రోత్సహించాలని కోరారు ఈ కార్యక్రమంలో డి సలీం, కిరణ్,రవి షోయబ్ వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# టీవీ స్వామి కవిత్వం ఆవిష్కరణ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మినీ కవిత్వం నుండి కవిత్వం వివిధ ప్రక్రియలు గా విస్తరించింది.లోకవృత్తం లో రెండు లైన్స్ లో చమక్కులు-తళుక్కులు కవిత్వం 505 ద్విపదులు గా విస్తరించడంజరిగింది.వై.రామకృష్ణ రావుకవి టీవీ స్వామిని అభినందించారు.వినోదంతో హాస్యం తో జీవిత సత్యాలు చెప్పారని ఆయన అన్నారు.శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో టీ వీ స్వామీ కవిత్వం ఆవిష్కరణ జరిగింది.ఈ వేడుక త్యాగరాయ గానసభ లో జరిగింది.కృతి స్వీకర్త రఘుశ్రీ కావడం విశేషం.!మానస సంస్థ కవి టీ వీ స్వామిని సత్కరించింది.డా. లలితా వాణి ( విద్యా వేత్త) ఆచార్య.టి. గౌరీ శంకర్( తెలుగు విశ్వ విద్యాలయం) సీ యస్. రాంబాబు(ఆకాశవాణి) పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిద్దె సురేష్ అధ్యక్షతన కవిసమ్మేళ్ళనం జరిగింది.బొల్లిముంత వెంకట రమణ మల్లయ్య చారి యాదగిరి తంగళ్లపల్లి తదితరులు కవిత్వం చేశారు.కడియాల ప్రభాకర్ మానస అధ్యక్షుడు బండారుపల్లి రామాచంబర్ రావు కోకా భవాని డా. అక్కిరాజు రామకృష్ణ అతిథులుగా పాల్గొన్నారు.టీ వీ స్వామీ పద్యాలు రాస్తున్న పండిత కవి - అని గౌరీ శంకర్ అన్నారు

# సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ స్పందించాలి..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్న పట్టించుకోవడంలేదని అంబర్పేట సర్కిల్ పరిధిలోని పలువురు స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. హిమాయత్ నగర్ డివిజన్లో టౌన్ ప్లానింగ్ ఏసిపి విధి నిర్వహణ లోపంతో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. వీటిని అడ్డుకునేందుకు గ్రౌండ్ లెవెల్ లో ఉన్న చైన్ మెన్లు అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి గుట్టు చప్పుడు కాకుండా భవనాలకు అండగా నిలుస్తున్నట్లుగా సమాచారం. వీరందరినీ నడిపించాల్సిన డిప్యూటీ కమిషనర్ సైతం నిమ్మకు నిరీత్తినట్లుగా, కుంటి సాకులతో వ్యవహరిస్తున్నారు. స్థానికులు డివిజన్లో ఒకటి , రెండు భవనాలను డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి రెండు నెలలు గడుస్తున్న చర్యలు శూన్యం. ఇదేమిటని ప్రశ్నిస్తే డెమోలేషన్ చేసేందుకు కమిషనర్ పర్మిషన్ ఇవ్వాలని ఒకసారి, పోలీసులు ప్రొటెక్షన్ ఇవ్వడం లేదని మరోసారి, ఎన్నికల కోడ్ పోవాలని మరోసారి చెప్పి తప్పించుకుంటున్నట్లుగా తెలిపారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసే అధికారం, డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారికి ఉంటుందా లేదా అనే విషయం కమిషనర్ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉన్నది. డెమోలేషన్ చెయ్యాలంటే డిసీగా నా చేతిలో ఉండదని, కమీషనరే పూనుకోవాలని చెబుతున్నట్లు పలువురు సూచించారు . చైన్ మెన్ లకు, ఏసీబీ, ఇతర టౌన్ ప్లానింగ్ ఉద్యోగులకు ఎన్ని మార్లు ఫోన్ చేసినా ఎత్తరని ఈ ప్రాంతంలో చర్చించుకుంటున్నారు. తలా పాపం తిలా పిడికెడు అన్నట్లుగా వచ్చే వాటాలతో అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనాలకు సెట్ బ్యాక్ లు ఏమాత్రం ఉండవని పలువురు అంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై భవిష్యత్తు ప్రమాదాలను అరికట్టేందుకు సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ స్పందించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే అంబర్పేట సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయం ముందు నిరసన తెలుపుతామని వారు హెచ్చరించారు.

# జాబ్ క్యాలెండర్ వేయాలి : నిరుద్యోగులు

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగమ్ ఎస్సీ ఎస్టీ బీసీ లకు కల్పించిన హక్కుల ద్వారా ఎమ్మెల్యే ఎంపీ, ప్రజా ప్రతినిధులు గా ప్రజా సేవ చేసే అవకాశం కల్పించింది మరియు మహిళలకు రక్షణ, అన్ని రంగాలలో అవకాశాలు కల్పించింది.ఈ సందర్భంగా రాజ్యాంగభద్ధ జాబ్ క్యాలెండరు విడుదల చేయాలి అని డిమాండ్ చేసారు సిటీ సెంట్రల్ లైబ్రేరీ స్టూడెంట్స్. నిరుద్యోగ జేఏసీ నేతలు గడుసు కృష్ణ,రవి,కిషోర్,సలీం మనోజ్, లక్ష్మీకాంత్, శ్రీను,నరేష్, కిరణ్ రాజకుమార్, మధు మిగితా నిరుద్యోగులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE CUM ADDL. CHIEF JUDICIAL MAGISTRATE AT: MALKAJGIRI**

**O.S.No. 791 OF 2025**

Between: -
**Smt. Yanala Chandrakala** and others **...Plaintiffs**

**AND**

**1) The Tahsildar** Kapra Mandal, Kapra, Medchal-Malkajgiri District.
**2) All Concerned ..Defendants**

**To,**
**ALL CONCERNED**

Please take notice that the Plaintiffs herein has filed the above Suit for declaration of Plaintiff's as legal heirs of deceased **Yanala Upender Reddy,** who died intestate on 03.02.2018 in respect of Suit Schedule Property. The above Said case is posted to **09.12.2025** at 10.30 am. In the above Court, If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents, either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

**SCHEDULE OF PROPERTY**

All that plot No.903 admeasuring 272 Sq.yards or 228.04 sq. meters in Sy.No. 229 to 246 , situated at Block no: 04, BN reddy nagar, Cherlapally, under GHMC Kapra Circle Ghatkesar mandal, Ranga reddy District Under SRO Uppal (Ranga Reddy District old), Medchal-Malkajgiri District (New) which comes under the GHMC Kapra registered in the office of Sub-registrar Uppal ( Medchal-Malkajgiri District new) bounded by: **North**: Plot No.902, **South** : Plot No: 904, **East** : Plot No 908, 908' **West** : 30 wide Road

**( By order of the Hon'ble Court )**
**RAJANIKANTH MUTHOJU, Advocate,**
H.No.5-1, Kundanpally, Keesara Mandal, Medchal-Malkajgiri-501301.

**IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**

O.S. No. 4570 OF 2025

Between:
Santosh Bajaj and Others ... Plaintiffs

AND

1. The Tahsildar, Nampally Mandal, Hyderabad District and Another ....Defendants

To
All Concerned

Whereas the above named Plaintiff's SANTOSH BAJAJ and Others have filed the suit for Legal Heirs of the Deceased Late. Satish Kumar Bajaj S/o Late. Ramnivas Bajaj died on 07th February 2024.

As per the order of said Hon'ble III Junior Court, the notice is issue in the name of General Public / All concerned who is Defendant No. 2 in the above suit. That in case anybody have any objection for declaring the plaintiffs as legal heirs of the deceased Late. Satish Kumar Bajaj S/o Late. Ramnivas Bajaj died on 07TH February 2024, he/she can file objection to the same by appearing on next date of hearing dated 04. December 2025 at 10:30 am before the Hon'ble HI Junior Court, City Civil Court, Hyderabad, failing which the suit will be decided in accordance with Law.

// By Order Of the Hon'ble Court //
Sd/-
**MOHAMMED SHOEB ALI ARSHAD**
Advocate
Mob: 8885351596

# ఆర్‌ఎస్ బ్రదర్స్ వారి 16వ షోరూమ్ గచ్చిబౌలిలో శుభారంభం

## ఐటీ రాజధాని గచ్చిబౌలిలో సరికొత్త షోరూమ్ ద్వారా రిటైల్ బ్రాండ్ విస్తృతిని పెంచుతున్న ఆర్.ఎస్.బ్రదర్స్











హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆర్.ఎస్. బ్రదర్స్ మరో మైలురాయిని అధిగమిస్తోంది. నవంబర్ 27 గురువారంనాడు తన 16వ షోరూమ్‌ను హైదరాబాద్ గచ్చిబౌలిలో శుభారంభం చేసింది. పి.వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, టి.ప్రసాదరావు, దివంగత పి. సత్యనారాయణలు స్థాపించిన ఈ సంస్థ తన విజయవంతమైన రిటైల్ ప్రస్థానంలో ఒక విశిష్టమైన బ్రాండ్‌గా చరిత్ర సృష్టించి అటు సంప్రదాయాన్ని ఇటు ఆధునికి జీవనశైలిని ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రశ్రేణితో షాపింగ్ ప్రియుల ఏకైక గమ్యంగా ఆవిర్భవించి, సాటిలేని వెరైటీలను సరసమైన ధరలకు అందిస్తూ నగరవాసుల విశ్వసనీయతను చూరగొంటూ, వారి హృదయాలకు మరింతగా చేరువయింది. పాపులర్ స్టార్ మీనాక్షి చౌదరి ఆర్.ఎస్.బ్రదర్స్ షోరూమ్ శుభారంభానికి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. కుటుంబంలోని అన్ని తరాలవారి అవసరాలను ప్రతిబింబిస్తూ, వివాహ వేడుకలకు అవసరమైన కొనుగోళ్ల గమ్యంగా, సర్వా ంగసుందరంగా ముస్తాబైన 16వ షోరూమ్‌ను శుభారంభంలో పాలుపం చుకోవడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. ఆర్‌ఎస్‌ఎస్ రిటైల్ ఎల్‌టిడి సంస్థ డైరెక్టర్లు, కొనుగోలుదార్ల పట్ల తమ అంకితభావం గురించి ప్రస్థా విస్తూ వారి అవసరాలకు అనుగుణంగా గచ్చిబౌలి షోరూమ్‌ను తీర్చిదిద్దడం తమ అదృష్టంగా, ఒక అద్భుతమైన అవకాశంగా భావిస్తున్నామని అన్నారు. సంప్రదాయాన్ని, సరికొత్త ఫ్యాషన్‌లనూ మేళవిస్తూ ఎప్పటి కప్పుడు వైవిధ్యభరితమైన వెరైటీలను, సరిసాటిలేని డిజైన్లను ఫ్యాషన్ ప్రియులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలియజేశారు. సంస్థ చైర్‌పర్సన్, హెూల్ టైమ్ డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు అతిథులకు స్వాగతం పలుకుతూ, ప్రతీకొత్త షోరూమ్ ద్వారా పర్వదినాలకు, పెళ్లి వేడుకలకు అచ్చంగా సరిపోయే ఫ్యాషన్లతో, డిజైన్లతో మా కస్టమర్ల హృదయాలకు చేరువవుతున్నాం. గచ్చిబౌలి ప్రాంతానికి మీ హృదయాల్లో సుస్థిర స్థానం ఉంది. అందరికీ ధన్యవాదాలు అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ రాజమౌళి మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా విస్తరించిన సంప్రదాయాన్ని, ఫ్యాషన్లను వస్త్రాభిరుచుల్ని మేళవించి గచ్చిబౌలి షోరూమ్‌లో కొలుదుదీర్చాం. కళ్యాణ మండపంలో కళకళలాడే వధూవరులకు కావలసిన వస్త్రాలంకరణ కోసం ఈ గచ్చిబౌలి విచ్చేయండి అంటూ కొనుగోలుదార్లకు స్వాగతం పలికారు. హెూల్ టైమ్ డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు తమ ప్రసంగంలో తమ అభిమాన కొనుగోలుదారుల స్ఫూర్తితో తమ సంస్థ ప్రమాణాలు ముమ్మాటికీ సమున్నత స్థాయికి చేరుకుంటున్నాయన్నారు. నాణ్యత, ధరలు, వెరైటీల విషయంలో తమ హామీని నిలబెట్టుకుంటూ అందరి అవసరాలను నెరవేర్చే వైవధ్యభరితమైన వస్త్రాలను ఒకే చోట అందుబాటులో ఉంచామన్నారు. గచ్చిబౌలి ఆర్.ఎస్. బ్రదర్స్ షోరూ మ్‌లో మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్ అవసరమైన ధరల్లో లభిస్తున్నాయి. ముఖ్యంగా సంప్రదాయం మొదలుకొని సరికొత్త వైరైటీ పట్టు చీరలకు ఆర్.ఎస్. బ్రదర్స్ పెట్టింది పేరు. పర్వదినాలకు, పెళ్లి వేడుకలకు అవసరమైన అత్యంత ఖరీదైన కంచిపట్టుచీరలు మొదలుకొని డిజైనర్ లెహంగాలు, పండగ కుర్తాలు, వెస్ట్రన్ వెరైటీలు, కిడ్స్‌వేర్ ఆర్.ఎస్. బ్రదర్స్ గచ్చిబౌలిలో లభిస్తున్నాయన్నారు. కుటుంబంలోని అన్ని తరాలవారిని అందుబాటు ధరలో అలరిస్తున్నాయన్నారు.

# డా. అంబేద్కర్‌కు నివాళులర్పించిన చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశ ప్రజలందరికి న్యాయం, స్వేఛ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తు రూపొందించబడిన మన భారత రాజ్యాంగం ఆమోదించబడిన సందర్భంగా దేశ ప్రజలందరికి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ స్టేట్ ప్రసిడెంట్ రాజు చేపూరి, భాస్కర్‌రెడ్డి, ముద్దగౌని మురళీధర్‌గౌడ్, ముద్దగౌని సంగీత, గంజి వెంకటేశం, బాలరాజ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షులుగా తోటకూర వజ్రష్ యాదవ్ నియామకం

- జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్‌తో కలిసి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తాం
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన తోటకూర వజ్రష్ యాదవ్ ని వారి నివాసంలో పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందని పార్టీ కార్యకలాపాలు ప్రజలకు మరింత చేరువవుతాయని విశ్వసిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా పార్టీ ప్రతిష్ఠమైన ప్రజా వ్యూహాలతో ముందకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కెపిహెచ్బి డివిజన్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, బోయిన్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మీ, ఫతేనగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ వేణి, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, ఐఎన్ టియూసి నాయకులు నరసింహ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకన్న, తూము కొండల్, జిబిన్, పవన్, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజింపజేసిన "ఇది ప్రమాదానికి సంకేతం" నాటక ప్రదర్శన







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : మనుషులు సమాజం పట్ల బాధ్యతలను కోల్పోయి తమ స్వార్థం కోసం ఎలాంటి నీచమైన పనులకైనా ఒడిగట్టడం, అది తీరని దుఃఖానికి దారితీస్తుందనే సందేశాత్మక ఇతివృత్తంతో రూపొందించినదే "ఇది ప్రమాదానికి సంకేతం" నాటకం ముఖ్యంగా విదేశాలో ఉన్న భారతీయులు ఎలాంటి హేయమైన పనులు చేస్తూ. శిక్షలకు గురవుతున్నారన్న అంశాలను తెలియజేస్తూ.. రాబోయే సమాజంలో జరగబోయే దుష్పరిణామాలను ముందుగా గ్రహించి ఇది ప్రమాదానికి సంకేతం అంటూ నాటకంలో తెలియజేశారు. రసరంజని హైదరాబాద్ ప్రతీనెలా రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నిర్వహిస్తున్న నాటక ప్రదర్శనల్లో భాగంగా గురువారం రాత్రి దృశ్యవేదిక, విజయవాడ వారి సమర్పణలో ఆకునాతి భాస్కర్ చన్ ద్ర రచనలో ఎస్.కె.మిత్రో దర్శకత్వం వహించిన "ఇది ప్రమాదానికి సంకేతం" నాటకంలో హెచ్ వీఆర్ఎస్. ప్రసాద్ నిర్వహణలో ప్రధాన పాత్రల్లో కె. శ్యామ్ ప్రసాద్, హెచ్వీఆర్ఎస్. ప్రసాద్, డి.ప్రకాష్, నరేన్, ప్రకాశరావు, భాగ్యరాజ్, భాస్కర శర్మ, సత్యానందిని తమతమ పాత్రలకు ప్రాణంపోసి అద్భుతంగా ప్రదర్శించారు. నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

## ఆధ్యాత్మిక చింతనతోనే ఆయురారోగ్యాలు
## అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమంలో
## శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅభయాంజనేయ స్వామి కమిటి ఆధ్వర్యంలో త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమం రెండవ రోజు విజయవంతంగా జరిగింది. అన్నదాత శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ –రాధా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వాములు, అభయ ఆంజనేయ స్వామి కమిటి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శివ గురు స్వామి సతీష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని అందులో భాగంగానే కార్తీక పౌర్ణమి, అయ్యప్ప దీక్షలు, శివ దీక్షలు, భవానీ దీక్షల స్వాములకు సాహెబ్‌నగర్‌లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిత్యన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెరగాలని తద్వారా మంచి సమాజ నిర్మాణంలో మనమందరం భాగస్వాములం కావాలని సతీష్‌కుమార్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి మాజీ అధ్యక్షులు కొత్త శ్రీధ ర్‌గౌడ్, ఎం. సురేష్‌గౌడ్, దాస్‌గౌడ్, రామ్‌బాబుగౌడ్, మల్లేష్ యాదవ్, పృద్వీరాజ్, నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య వందలాది మందితో భారీ నిరసన ప్రదర్శన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటూ జీవోలు తీసి,చివరకు 17 శాతం మాత్రమే ఇవ్వడం అన్యాయమని తెలంగాణా బీసీ జాక్ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. గురువారం రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ మోదీ రాందేవ్ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు అంజి నాయకత్వంలో నిజాం కాలేజి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనకు బీసీ జాక్ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డెక్లరేషన్ చేశారు. పంచాయతీ రాజ్ సంస్థలలో బీసీలకు 42 శాత రిజర్వేషన్లు కల్పిస్తామని, కోట్ల కరపత్రాల ఎన్నికల మేనిఫెస్టో లో ముద్రించారు. ఇంటింటికి ప్రచారం చేశారు. ఎన్నికల ముందు ప్రతి ఎన్నికల సభలో వాగ్దానం చేశారు. ఎన్నికల తర్వాత ప్రతి సభలో వాగ్దానంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుపుకుంటామన్నారు.

ఎన్నికల తర్వాత అసెంబ్లీలో చట్టం చేశారు. మంత్రివర్గంలో రెండు సార్లు తీర్మానం కూడా చేశారు. జనాభా లెక్కలు , ఆఖరకు 42 శాతం కల్పిస్తూ రాజ్యాంగ బద్దంగా జీవో నెంబర్ 9 జారీ చేశారు. బీహార్ ఎన్నికలు ముగియగానే చడి చప్పుడు కాకుండా రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 శాతంనకు తగ్గిస్తూ, మరో జీవో నెంబర్ 46 జారీ చేశారు. అమలు చేయడంలో 17 శాతంనకు తగ్గించి, తీవ్ర అవక-తవకలు పాల్పడ్డారు.

జీవో 46 కారణంగా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. పలు జిల్లాల్లో, అనేక మండలాల్లో, గ్రామాల్లో బీసీలకు ఒక్క సర్పంచ్ లేదా వార్డు సభ్యుని సీటు కూడా కేటాయించలేదని దాదాపు 1200 సర్పంచ్ పదవులు దక్కకుండా పోయాయి అన్నారు. అఖిలపక్షాన్ని ప్రధానమంత్రిని కలవడానికి తీసుకు వెళ్లలేదని అన్నారు. బీహార్ ఓటర్ల విషయంలో నెల రోజులు పార్లమెంట్ ను బహిష్కరించారు కానీ, బీసీల విషయంలో ఒక్కరోజు కూడా ప్రస్తావించలేదనీ గుర్తు చేశారు. రిజర్వేషన్ల కేసు హై కోర్ట్ లో నడుస్తుండగా తీర్పు రాకముందే ఎన్నికలకు ఎలా వెళతారు అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే ప్రైవేటు బిల్లు ఎందుకు పెట్టలేదు, ఇదేనా వాగ్దానం అమలు చేసే విధానం అని విమర్శించారు.కాంగ్రెస్ అంటే మోసం అనేది ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక రెండేళ్లు డ్రామా నడిపి, ఇప్పుడు ఇవ్వలేమని చేతులు ఎత్తివేయడం దుర్మార్గమని విమర్శించారు. ఈ నిరసన ర్యాలీలో

జాతీయ బి.సి సంక్షేమ సంఘం కో %-% ఆర్డినేటర్ ర్యాగ అరుణ్ కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు భూమన్న యాదవ్, తెలంగాణా బి.సి సంక్షేమ సంఘంవర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, అనంతయ్య, పగిళ్ళ సతీష్, అంజి గౌడ్, నిఖిల్, బాలస్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి : డి.ఆర్.ఓ.వెంకటాచారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఏన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని డి.ఆర్.ఓ.వెంకటాచారి అన్నారు. గురువారం నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లోని వనీతా మహావిద్యాలయ శంకర్‌జీ హాల్‌లోగల ఆడిటోరియం హాల్‌లో ఏ.పి.ఓ.,ఓ.పి.ఓ.లకు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ విధి, విధానాలు, ఏన్నికల నియమాలు,బాధ్యతలపై వివరించి,ఏన్నికలను నిబద్ధత,పారదర్శకంగా జరిగేలా ఏన్నికల నిర్వహణ అధికారులు సమన్వయంతోకల్సి పనిచేయాలని ఆయన సూచించారు. డిసెంబర్,7న నిర్వహించే ఈ ఏన్నికల్లో మొత్తం 14 మంది డైరెక్టర్ బోర్డు సభ్యులకు స్థానాలకు పోలింగ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. మొత్తం 78 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా,వాటిలో 68 పోలింగ్ కేంద్రాలు ఏగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజస్తాన్ రాష్ట్రంలోని జైపూర్, భిల్వారా,మహరాష్ట్రలోని ముంబై, ఆంధ్ర ప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు,రాజమండ్రి,తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నగరాల్లో ఆయా బ్యాంకుల పరిధిలో 10 కేంద్రాలను అక్కడి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో పర్యవేక్షణను నిరంతరం కొనసాగేలా సి.సి.టి.వి. కెమెరాలను ,వెబ్ కాస్టింగ్ సదు పాయాలను కూడ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏన్నికల రోజున ఏగ్జిబిషన్ గ్రౌండ్స్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుందని,37వేలకుపైగా ఓట్లు ఉన్నందున, ఏక్కడకూడా సమస్యలు



ఉత్పన్నం కాకుండా పకడ్బందిగా తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో ముందుగా ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఏన్నికల పోలింగ్ అధికారులు రిపోర్ట్‌చేసి,ఏన్నికల సామాగ్రి తీసుకురావాలని ఆయన సూచించారు. ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లోని కమల నెహ్రూ పాలిటెక్నిక్ భవనంలో స్ట్రాంగ్ రూమ్‌తోపాటు కౌంటింగ్ ఏర్పాట్లుకూడా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణ కేంద్రంలో ఎస్.ఈ.ఎం.,రిటర్నింగ్ సహాయక రిటర్నింగ్ అధికారి జ్యోతి,లా అధికారి శ్రీధర్,డి.సి.ఓ. ప్రసన్న, మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధికారులు, జిల్లా కో-ఆపరేటివ్ బాంయ్క్ అధికారులు,పి.ఓ.,ఏ.పి.ఓ.,ఓ.పి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్‌లో బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఆటలతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ పేర్కొన్నారు. మధురానగర్ వెల్ఫేర్ అసోసియేషన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్-15 ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. మధురానగర్‌లోని దండు చిన సత్యనారాయణ రాజు ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసంతోపాటు చక్కటి దేహ దారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు ఆటలకు సమయం కేటాయించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ విషయంలో మధురానగర్ అసోసియేషన్ వారు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అదేవిధంగా ఏవైనా సమస్యల విషయమై అసోసియేషన్ వారు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ టోర్నమెంట్‌కు ప్రత్యేక అతిథిగా హాజరైన తెలంగాణ పోలీస్ అకాడమీ అడిషనల్ ఎస్పీ, తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి.వెంకటరావు మాట్లాడుతూ చదువులుంటే చాలు క్రీడలతో పనేముందని భావిస్తున్న నేటి సమాజంలో క్రీడలను ప్రోత్సహించడానికి మధురానగర్ అసోసియేషన్ చేస్తున్న కృషి పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్లు కూడా ప్రకటించిందని, ప్రారంభం జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి గ్రూప్-1 ఆఫీసర్ ఉద్యోగం వరకు క్రీడాకారులు (జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిస్తే) పొందుకొనే అవకాశం ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే నవీన్ యాదవ్, అడిషనల్ ఎస్పీ వెంకటరావు మధురానగర్ అసోసియేషన్ వారితో కొద్దిసేపు బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి కే.వంశీ ప్రసాద్, అరబిందో ఫార్మా డైరెక్టర్ మదన్ మోహన్‌రెడ్డి, మధురానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షులు ఎం.ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్.వీ.మనోహర్‌రావు, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి సి. హను మంతరావు యాదవ్, ఇతర కార్యవర్గం, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# వినోభా నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గంలో) ముషీరాబాద్ డివిజన్‌లోని వినోభా నగర్‌లో రూ.6.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ విస్తరణ పనులకు ఈరోజు ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ పనులు వేగవంతంగా పూర్తవుతాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ - ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వినోభా నగర్‌లో డ్రైనేజీ సమస్య తొలగించడం ద్వారా బస్తీలో శుభ్రత, ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడతాయని తెలిపారు. పనులు నాణ్యతతో, సమయానికి పూర్తి కావాలని అధికారులకు ఆదేశించారు.కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీయం మోహన్‌రాజ్, మేనేజర్ సురేష్, బిఆర్ఎస్ ముషీరాబాద్ మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తిప్రభాకర్, బిఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొండ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్, సీనియర్ నాయకులు తల్లారి శ్రీకాంత్ ముదిరాజ్, శివ ముదిరాజ్, దినదయాళ్ రెడ్డి, పూస గోరకనాథ్, సత్యనారాయణ బాబు, అనిల్ కుమార్ టిల్లు, వెంకటేష్, జావీద్, ఖాన్, బలవంత్ రాజ్, సర్వర్, జఫ్ఫార్ ఖాన్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక బస్తీవాసులు ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ -డ్రైనేజీ సమస్య పరిష్కారంతో బస్తీలో ఆరోగ్యకర వాతావరణం నెలకొంటుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

# కట్టిపడేసిన స్టైల్ స్పెక్ట్రమ్ పేరిట ఫ్యాషన్ ఈవెంట్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ గురువారం "స్టైల్ స్పెక్ట్రమ్" పేరిట ఫ్యాషన్ ఈవెంట్ ను నిర్వహించింది. ఇది ఫ్యాషన్ స్టడీస్ విద్యార్థుల ఆవిష్కరణ, కళాత్మకతను హైలైట్ చేసే స్ఫూర్తి దాయకమైన ఫ్యాషన్ ఈవెంట్ గా నిలిచింది. గుండ్ల పోచంపల్లి లో జరిగిన ఈ ప్రదర్శనలో 11, 12 తరగతుల వారి ప్రత్యేకమైన డిజైన్ ప్రాజెక్టులు ఉన్నాయి. గ్రేడ్ 11 విద్యార్థులు "ఫ్యాషియోనీర్" అనే పేరుతో వారి సేకరణను ప్రదర్శిం చారు. వారు 70% అసాధారణ మరియు వ్యర్థ పదార్థాలు 30% ఫాబ్రిక్‌ను మాత్రమే ఉపయోగించి దుస్తులను రూపొందించడానికి సవాలు చేయ బడ్డారు. పర్యావరణ స్పృహతో కూడిన ఫ్యాషన్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.గ్రేడ్ 12 విద్యార్థులు పురాతన నాగరికతల నుండి ప్రేరణ పొందిన మంత్రముగ్ధులను చేసే సేకరణ "వింటేజ్ వీల్స్" ను ప్రదర్శించారు. వారి బృందాలు రోమన్, ఈజిప్షియన్, భారతీయ మరియు గ్రీకు దుస్తుల యొక్క చక్కదనాన్ని ప్రతిబింబిస్తాయి, చారిత్రక ఫ్యాషన్ సంప్రదాయాల యొక్క కాలా తీత అందం మరియు అధునాతనతను సంగ్రహిస్తాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫ్రీలాన్స్ మోడల్, డిఆర్ఎస్ 2016 పూర్వ విద్యార్థిని మేధా రెడ్డి పాల్గొని, ఆమె ఫ్యాషన్ పరిశ్రమలో తన వృత్తిపరమైన ప్రయాణాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్య క్రమం అద్భుతమైన విజయాన్ని సాధించింది, విద్యార్థుల సృజనాత్మకత, ఆవి ష్కరణ మరియు ఫ్యాషన్ పట్ల మక్కువకు ప్రేక్షకులు తీవ్రంగా ఆకట్టుకున్నారని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐ. వేణు గోపాల్ అన్నారు.

# టీకేఎస్ ధర్నా!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ కార్మిక సమాఖ్య ఆధ్వ ర్యంలో కార్మికుల హక్కుల మహా గర్జన సభ ఇందిరా పార్క్ వద్ద జరిగింది. వ్యవస్థాప అధ్యక్షులు కలకోటి రామయ్య ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది.జూబ్లీహిల్స్ లో బీసీ నేత నవీన్ యాదవ్ గెలుపుకు తాము మద్దతు ఇచ్చామని రామన్న తెలిపారు.బందెల యాదగిరి స్వరాజ్యం ఈశ్వర్ మల్లేష్ దారుపల్లి అనిల్ కమల తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో నైపుణ్యత సాధించాలి

## కాకతీయ పాఠశాల ఎన్నికల కార్యక్రమంలో రాచకొండ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి






వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవిద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని, అందుకోసం కాకతీయ పాఠశాలలో విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలన్న లక్ష్యంతో తగిన శిక్షణ అందిస్తున్నామని కాకతీయ పాఠశాల మేనేజ్మెంట్ తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలోరాణించాలన్న సంకల్పంతో ఎల్బీనగర్ కాకతీయ పాఠశాలలో వివిధ హోదాలకు సంబంధించి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు గురువారం అధికారికంగా హోదాలను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైబర్క్రైమ్ రాచకొండ లక్ష్మి మాధవి, పాఠశాల జోనల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ చంద్ర, డైరెక్టర్స్ వెంకట్, రాధ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరిమళ పాల్గొని ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు వారి యొక్క సభ్యత్వాన్ని తెలుపుతు సన్మానించారు. ఇందులో భాగంగా లక్ష్మి మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పుడు ఓటమిని అంగీకరించవద్దని, లక్ష్య సాధన ముఖ్యమని, ఎదుటి వారికి సహాయ పడే విధంగా విద్యార్థులు మెలగాలని తెలిపారు. ఇందులో భాగంగా జోనల్ ప్రిన్సిపాల్ రమేష్ చంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరిమళ లు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలంట విద్యార్ధి దశ అత్యంత కీలకమైనద ని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం

## హాజరైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

వెంగళరావునగర్, మేజర్న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ బి-బ్లాకు శక్తిస్థల్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుకూరి శ్రీకాంత్రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నాగేందర్ గురుస్వామి నేతృత్వంలో అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం, పుష్పార్చన, పల్లకీ సేవ, పడి ప్రజ్వలన తదితర పూజలు నిర్వహించారు. పడిపూజలో పాల్గొన్న మాల ధరించిన అయ్యప్ప స్వాములు ఆలపించిన భక్తి గీతాలు, భజన కీర్తనలు భక్తులను ఆధ్యాత్మిక సాగరంలో ఓలలాడించాయి. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, నాయకులు చిలకల వెంకటేశ్వరరావు, కాసరనేని కిషోర్, రాజేంద్రప్రసాద్, కొల్లి లక్ష్మణ్, వంశీకిరణ్ గురుస్వామి, హేమచంద్ గురుస్వామి, ప్రఖ్యాత్రెడ్డి స్వామి, సాయికుమార్ స్వామి, దుర్గా లోహిత్ స్వామి, యశ్వంత్రెడ్డి స్వామి తదితరులు పాల్గొన్నారు.





# యునిసెఫ్ ఇండియా సమావేశంలో డేవిడ్ బెకమ్తో దివిస్ ఫౌండేషన్ ప్రతినిధులు



అమీర్ పేట,మేజర్ న్యూస్:యునిసెఫ్ గ్లోబల్ గుడ్విల్ అంబాసిడర్ అయిన డేవిడ్ బెకమ్ భారతదేశ పర్యటనను పురస్కరించుకుని,ప్రముఖ నాయకులు మరియు సమాజంలో మార్పు తెచ్చే వ్యక్తుల కోసం ఒక చిన్న సమావేశాన్ని యునిసెఫ్ ఇండియా ఏర్పాటు చేసిందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో తాజ్ మహల్ ప్యాలెస్ హొటల్లో ఈ ప్రత్యేక కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశం ద్వారా, భారతదేశంలో,ప్రపంచవ్యాప్తంగా పిల్లల కోసం యునిసెఫ్ చేస్తున్న మంచి పనుల గురించి అతిథులు నేరుగా తెలుసుకునే చక్కటి అవకాశం లభించిందన్నారు.నగరానికి చెందిన దివిస్ ఫౌండేషన్ కీలక యాజమాన్యం నుండి మేనేజింగ్ డైరెక్టర్ నీలిమ దివి,మరియు ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ గద్దం,డేవిడ్ బెకమ్ మరియు ఇతర ప్రభావవంతమైన నాయకులతో కలిసి పిల్లలకు అవకాశాలను మెరుగుపరచడంపై చర్చించారన్నారు.ప్రఖ్యాత ఫుట్బాల్ ఆటగాడు మరియు యునిసెఫ్ గ్లోబల్ గుడ్విల్ అంబాసిడర్ అయిన డేవిడ్ బెకమ్, తాను బాలల హక్కుల కోసం చేసిన ప్రచారం మరియు అనుభవాలను పంచుకున్నారు. నిస్సహాయులైన పిల్లల జీవితాలను మెరుగుపరచడానికి సంస్థ చేస్తున్న కృషిని ఆయన గుర్తు చేశారు.ఈ ప్రత్యేక కార్యక్రమం,పిల్లల కోసం చర్చ,స్ఫూర్తి,సమష్టి నిబద్ధతను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ,రక్షణ అందుబాటులో ఉండేలా చూడాలనే యునిసెఫ్ లక్ష్యానికి ఇది అనుగుణంగా ఉంది.భారతదేశ పిల్లల కోసం అర్థవంతమైన మార్పును తీసుకురావడానికి ప్రభావవంతమైన వ్యక్తులను ఒక వేదికపైకి తీసుకురావడం యునిసెఫ్ ఇండియాకు ఒక గౌరవంగా భావిస్తోందన్నారు.

# గౌతమినగర్లో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థళిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గౌతమినగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి గురువారం జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో నూతన రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు, పార్క్ అభివృద్ధి, భూగర్భ డ్రైనేజీ మరమ్మతులు చేయించాలని కోరుతు కార్పోరేటర్కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కార్పోరేటర్ త్వరలోనే కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం రాజగోపాల్, ఇంజనీరింగ్ విభాగం డిఇ దామోదర్రావు, జలమండలి మేనేజర్ భవ్య, విద్యుత్ శాఖ ఇమ్రాన్, కాలనీ అధ్యక్షులు సుధాకర్గౌడ్, ఉపాధ్యక్షులు నారాయనరావు, రాజు, కమిటి సభ్యులు సాయిబాబా, సుకుమార్, ఆంజనేయులు, శ్రీహరిరెడ్డి, కాలనీ పెద్దు సుబ్బారావు, విజయ్, రవీందర్, మల్లేశ్వర్రావు, మూర్తి, గుప్తా, యాదయ్య, ఇస్మాయిల్, సుగుణలక్ష్మి, దయానంద్ యాదవ్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# అపురూప దృశ్య కావ్యం

## కళ్యాణ శ్రీనివాసం నృత్య రూపకం







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : శ్రీనివాస కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ 45వ వార్షికోత్సవం సందర్భంగా ప్రఖ్యాత నాట్య గురువు పద్మశ్రీ శోభా నాయుడు కుమార్తె సాయిశివ రంజని నాయుడు తన శిష్య బృందం తో కలిసి కళ్యాణ శ్రీనివాసం నృత్య రూపక ప్రదర్శన రవీంద్ర భారతిలో ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణీ, ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లి శోభా నాయుడు నాట్య కౌశలం పుణికి పుచ్చుకుని శివ రంజని నర్తనం అభినయంలో తొలి ప్రదర్శన లోనే పరిణతి చూపారని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. సభకు ముందు మహా విష్ణువు భూలోకంలో తెలుగు వారి ఇలవేలుపుగా శ్రీ వెంకటేశ్వర స్వామిగా అవతరించి మానవ జన్మ లోని బాధలను అనుభవించి పద్మావతిగా అవతరించిన లక్ష్మీ దేవినీ వివాహం చేసుకున్న తీరును కళ్యాణ శ్రీనివాసం నృత్య రూపకంలో కళ్లకు కట్టిన విధంగా ప్రదర్శించారు. ప్రఖ్యాత గీత స్వర రచయిత బాలాంత్రపు రజనికాంత రావు రచనలో కె. సూర్య ప్రకాశ రావు సంగీతం సమకూర్చిన కళ్యాణ శ్రీనివాసం గతంలో శోభా నాయుడు నృత్య రూప కల్పనలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారని అదే ఒరవడిని అందుకుని శివ రంజని నాయుడు పద్మావతిగా తొలి ప్రదర్శన చేశారు. సాగరిక శ్రీ వెంకటేశ్వర స్వామిగా ముప్పై రెండు మంది ఇతర పాత్రల్లో నర్తించి ప్రేక్షకుల్ని సమ్మోహితులను చేశారు. శివ రంజని శిష్య బృందం గజ్జె పూజతో జతి స్వరం నర్తించారు.

# హయత్నగర్ కోర్టులో లేడీ బార్ అసోసియేషన్ హాల్ ప్రారంభం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హయత్నగర్ కోర్ట్ ప్రాంగణంలో న్యూ లేడీ బార్ అసోసియేషన్ హాల్ ప్రారంభమయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి ఏ. కర్ణకుమార్, గౌరవ అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ హయత్నగర్ కోర్ట్ సైమా ఫాతిమా, ఆత్మీయ అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ హయత్నగర్ ఫర్హీన్ బేగంలు హాజరై హాల్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కమిటి 2025-2026 బార్ అసోసియేషన్ హయత్నగర్ ప్రసిడెంట్ మోడెమ్ ప్రభాకర్గౌడ్, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ కమిటి సభ్యులు పాల్గొన్నారు. న్యాయ వ్యవస్థలో పెరుగుతున్న న్యాయ సేవలకు అనుగుణంగా న్యాయవాదులకు కావాల్సిన కనీస సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులు అవసరమైన మేరకు కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా న్యాయమూర్తులు సూచించారు.

# మైండ్‌స్పేస్ సోషల్ హైదరాబాద్ లంచ్ అవర్ కోసం ప్రత్యేక థాలీలు టిఫిన్స్!



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్‌లో బాగా ఇష్టపడే కేఫ్-బార్ అయిన మైండ్‌స్పేస్ సోషల్, కార్యాలయపు తొందరలో ఉండే మరియు రుచిని కోరుకునే వారి కోసం సరికొత్త వారాంతపు లంచ్ ఆఫర్‌ను పరిచయం చేసింది: ?370 నుండి ప్రారంభమయ్యే పోష్టిక లంచ్ థాలీలు %ఽ% టిఫిన్స్. టెక్ హడావిడి, పాత నగరపు ఆకర్షణ కలగలిసిన హైదరాబాద్ ప్రజలు తమ భోజనం శుభ్రంగా, రుచికరంగా, తక్కువ సమయంలో పూర్తవ్వాలని కోరుకుంటారు. ఈ భోజనాలు సరిగ్గా ఆ "క్విక్ బ్రేక్, ఫుల్ శాటిస్‌ఫాక్షన్" సమయాల కోసమే రూపొందించబడ్డాయి. సమయం: సోమవారం నుండి శుక్రవారం వరకు, మధ్యాహ్నం 12:00 %-%సాయింత్రం 5:30. ప్రత్యేకత: ఉదారమైన పరిమాణం, ఇంటి రుచి, మంచి విలువ. "ఒక ప్లేట్, అంతా సార్టెడ్. ఈ ప్రతి భోజనం ఒక పూర్తి, సమతుల్యమైన ప్లేట్‌గా కిరాక్ టేస్ట్‌తో తయారు చేయబడింది, ఎక్కువ యాడ్-ఆన్స్ లేదా సుదీర్ఘ నిర్ణయాలు అవసరం లేకుండా. మెనూ ముఖ్యాంశాలు: డబ్బావాలా టిఫిన్: ధర: వెజ్ - ?370 / నాన్-వెజ్ - ?390 వివరణ: క్లాసిక్ ఇంటి భోజనం సౌకర్యం. పప్పు, కూర/చికెన్ కూర, రోటీ, మరియు అన్నం. పరిచయమైన, సింపుల్ 'డబ్బా' భోజనం, కానీ సోషల్ స్టైల్‌లో. థాయ్ థాలీ:ధర: వెజ్ - ?525 / నాన్-వెజ్ - ?550 వివరణ: గ్రీన్ కర్రీ, అన్నం, బొప్పాయి సలాడ్, పాపడమ్స్ లేదా ప్రాన్ క్రాకర్స్. ఆఫీస్ లంచ్‌ని అప్‌గ్రేడ్ చేయాలని అనిపించినప్పుడు. చింజాబి థాలీ: ధర: వెజ్ - ?525 / నాన్-వెజ్ - ?550. వివరణ: మోమో, స్ప్రింగ్ రోల్స్, చైనీస్ భేల్, పనీర్/చికెన్ ఇన్ బ్లాక్ పెప్పర్ సాస్, మరియు ఫ్రైడ్ రైస్/నూడుల్స్. హైదరాబాద్ ఇష్టపడే ఇండో-ఏషియన్ కాంబో. దేశీ థాలీ: ధర: వెజ్ - ?525 / నాన్-వెజ్ - ?550. వివరణ: పనీర్ లేదా చికెన్ మెయిన్స్, దాల్ మఖానీ, అన్నం, రోటీ, సలాడ్, పాపడ్, మరియు గులాబ్ జామూన్. "ఆజ్ లంచ్ ఫుల్-ఆన్ చాహియే" అనుకున్నప్పుడు సరిపోయే పూర్తి, ఇండల్జెంట్ ప్లేట్.

# పోస్టర్ ఆవిష్కరణ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చార్మినార్, భాగ్య లక్ష్మీ గుళ్ళో పోస్టర్ విడుదల జరిగింది. శ్రీ కీర్తి నృత్య అకాడమీ వ్యవస్థాపకులు, ఈ ప్రదర్శన డైరెక్టర్ డాక్టర్ సజని వల్లభ నేని నేతృత్వం లో జరగ నున్న ఈ పోస్టర్ ఆవిష్కరణ బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి చేశారు. డాన్స్ ఇండియా మ్యాగజైన్ ప్రధాన సంపాదకులు, ఈ ప్రదర్శన చైర్మన్ బి..ఆర్. విక్రమ్ కుమార్ సారథ్యం లో జరిగే ఈ పండుగ లో దేశం లో, తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖ నాట్య కళాకారులు ఈ ప్రదర్శన కు రాబోతున్నారు అని డాకర్ సజని వల్లభ నేని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి వర్యులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు ఈ విశేష పండుగ విచ్చేస్తున్నారని ఆమె అన్నారు.
డిసెంబర్20న రవీంద్ర భారతి లో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు.ప్రముఖ జర్నలిస్ట్, కళా పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ, సంస్థ నిర్వాహకులు హేమ, తదితరులు ఈ పోస్టర్ ఆవిష్కరణ లో పాల్గొన్నారు. భాగ్య లక్ష్మీ ఆలయ ట్రస్టీలు శశి, మనోజ్ ఈ ఆవిష్కరణ సమయంలో అమ్మ వారి దగ్గర పూజల ఏర్పాట్లు చేశారు.

## జనరల్ స్థానాల్లో బీసీలు పోటీ చేయాలి

**తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ పిలుపు**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని, చివరకు 17.08 శాతానికి పరిమితం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు జనరల్ స్థానాల్లో సైతం బీసీలు పోటీ చేయాలని తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఫ్రంటు కన్వీనర్ దుర్గయ్య గౌడ్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కన్వీనర్ ఆయిలి వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్, ఎలికట్ట విజయ్ కుమార్, బైరి శేఖర్ లతో కలిసి బాలరాజ్ గౌడ్ ప్రభుత్వ తీరును ఎండగడ్డారు. జనాభాలో 60 శాతం ఉన్న తమకు 17 శాతం రిజర్వేషన్లు సరి కాదని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్లు, వార్డు మెంబర్లలో సైతం తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 9, హైకోర్టులో వాదనలు ముగియకముందే జీవో 46 తో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని వెల్లడించారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర వాగ్దానాలు ఏమయ్యా అని ప్రశ్నించారు. కులాల లెక్కలు బయట పెట్టకుండా 56% గా ఉన్నామని తెలిపిన మీరు, 17 శాతం గా రిజర్వేషన్లు ఇవ్వడం దుర్మార్గంగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పేందుకు బీసీలు జనరల్ స్థానాల్లో కూడా పోటీ చేయాలని పిలుపునిచ్చారు. వీరికి కోసం పొలిటికల్ ఫ్రంట్ తరపున ప్రచారం నిర్వహించి బహుజన రాజ్యాన్ని తెలంగాణ గడ్డపై స్థాపిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ ఫ్రంట్ నూతన కార్యదర్శులుగా గోలి యాదగిరి , ధన్ రాజులకు చైర్మన్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో నేతలు భూషణం, హర్షవర్ధన్, బోయ గోపి, గిరి, మెట్టు గంగారం, నాగేశ్వర్ గౌడ్, నాగభూషణం ,అనిల్, వాసుగౌడ్, యాదగిరి ,సచిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రోహిన్ రెడ్డి ఇంట్లో కాంగ్రెస్ నేతల సన్మానం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: గురువారం రోహిన్ రెడ్డి నివాసానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి నీ మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు.సన్మాన కార్యక్రమంలో సోమాజిగూడ డివిజన్ అధ్యక్షులు నారికెల నరేష్ కుమార్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటూరి రమేష్, పార్టీ నాయకులు మహేందర్, విష్ణు, బైండ్ల శ్రీనివాస్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన నాయకులు, కార్యకర్తలు రోహిన్ రెడ్డి పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తూ పార్టీ బలోపేతం దిశగా శక్తివంచన లేకుండా పనిచేస్తామని అన్నారు.

## ఐ బొమ్మ రవిని విడుదల చేయిస్తా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఐ బొమ్మ రవిని బెయిల్ మీద విడుదల చేసేందుకు ఐదు పిటిషన్లు కోర్టులో వేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఏపీ హైకోర్టు సీనియర్ న్యాయవాది పెటేటి రాజారావు తెలిపారు. గురువారం ఆయన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో విలేకరులతో మాట్లాడుతూ.. ఐ బొమ్మ రవిని ఎన్కౌంటర్ చేయమని చెప్పేందుకు సినీ ప్రముఖులు ఎవరని ఆయన ప్రశ్నించారు. చట్టం ఎవరి చుట్టం కాదని, తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. ఈ కేసును తాను చాలెంజ్ గా తీసుకుంటున్నానని అన్నారు. తన వాదనలు న్యాయమూర్తుల ముందు బలంగా వినిపించి రవికి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ విషయంలో అతని కుటుంబ సభ్యులు, తండ్రి ధైర్యంగా ఉండాలని సూచించారు.

# గుడివాడ అలంకార్ రెస్టారెంటు ప్రారంభం!



హైదరాబాద్, మేజర్ న్యూస్: అయ్యప్ప సొసైటీ లోని గుడివాడ అలంకార్ రెస్టారెంట్ని ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి, ప్రేమకుమార్ , అలంకార్ రెస్టారెంట్ ఎండీ మీనాకుమారి, తో పాటు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ప్రారంభించారు. సుమారు నలభైకి పైగా ఆంధ్ర ప్రాంతపు గుడివాడ రూపాలను అందించడంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న "గుడివాడ అలంకార్" తమ మొదటి బ్రాంచ్ ను హైదరాబాద్ భోజన ప్రియులకు వైవిధ్యమైన రుచుల ద్వారా మనోహరాన్ని అందిస్తోంది. ప్రజలు ఎంతో ఇష్టంగా ఆస్వాదించే శాకాహారం, మాంసాహారంతో విభిన్న రుచులతో అందించడమే తమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. మీనా కుమారి మాట్లాడుతూ తమ వద్ద వేజ్ అండ్ నాన్వెజ్ తాలితో పాటు రకరకాల సీ ఫుడ్ చాలా స్పెషల్ వంటకాలను అందిస్తున్నామని%'% మాదాపూర్ లో తాము ప్రారంభించిన ఈ రెస్టారెంట్ లో ఫ్యామిలీ అంతా కలిసి భోజనం చేసే వసతులు కల్పిస్తున్నామని%'% భిన్న రకాలు వంటకాల రుచికరంగా ప్రజలకి అందించడం మా లక్ష్యంగా పెట్టుకున్నామని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ అన్ని ప్రాంతాలలో వ్యాపారం ఉండాలని ఉపాధి కల్పన పెంచుతూ మంచి రుచికరమైన వంటకాలు అందిస్తున్నారు అని వారిని అభినందించారు. రుచి, నాణ్యత ప్రజలు ఎపుడూ కోరుతుంటారు అని మరిన్ని శాఖలు పెట్టి ఇలాగే ముందుకు సాగాలి అని తెలిపారు. బైరెడ్డి సిద్ధార్థ్ మాట్లాడుతూ 1968 లో మొదట గుడివాడ అలంకార్ ను ప్రారంభించి యాభై కి పైగా సంవత్సరాలు రెస్టారెంట్ బిజినెస్ ను నడపడం చాలా కష్టమైన పని కానీ రుచి, నాణ్యత తో పాటు ఎంతో శ్రమ, తన అభిరుచి వలన ఇన్ని సంవత్సరాలు ముందుకు తీసుకువచ్చారు, ఇపుడు హైదరాబాద్ వారికి అందుబాటులో ఉండడం, ఉద్యోగ అవకాశాలు కల్పన మంచిది అని వారికి అభినందనలు తెలిపారు.

**పడాల రామ రెడ్డి లా కళాశాలలో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పడాల రామ రెడ్డి లా కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పడాల రామ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు పడాల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. పి. విజయకళ్యాణి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.దీపప్రజ్వలనంతో ప్రారంభమైన వేడుకలో తులసి మొక్క నాటడం ద్వారా రాజ్యాంగ విలువలకు ప్రతీకాత్మకంగా నివాళి అర్పించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి రాజ్యాంగ ప్రస్తావికా ప్రమాణ స్వీకారం చేశారు. గిటార్ స్వరాలతో జాతీయ గీతాన్ని ఆలపించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆరు మౌలిక హక్కులపై ఆధారంగా నాటకాలు, హక్కులు%-%విధులు%-%చట్ట అవగాహనపై క్రియాశీల కేంద్రాలు, ఫ్రీడమ్ వాల్, రిడిల్ కార్నర్ వంటి వినూత్న కార్యకలాపాలు విద్యార్థుల చైతన్యాన్ని పెంపొందించాయి. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు ప్రస్తావిక ప్రతులు బహుమతులుగా అందించారు.తరువాత ఎలక్యూషన్ పోటీల బహుమతులు, నాటక ప్రదర్శన పతకాలు, నిర్వహణలో పాల్గొన్న వారికి కృతజ్ఞతా సర్టిఫికెట్లు, హస్తకళా పోస్టర్లు మరియు సృజనాత్మక రచనలకు ప్రత్యేక ప్రశంసలు ప్రదానం చేశారు. జాతీయ గీతాన్ని గిటార్ స్వరాలతో ఆలపించడం ద్వారా కార్యక్రమం గౌరవప్రదంగా ముగించారు.

## ఈనెల 29తేదిన విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో జిల్లా స్థాయి క్రీడలు-ఏ.డి.రాజేందర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశాలమేరకు దివ్యాంగులకు ఈనెల 29వ తేదిన చాదర్‌ఘాట్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో జిల్లా స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్లు దివ్యాంగుల,వయో వృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 29వ తేదిన ఉదయం 9.00 గంటలకు జిల్లాలోని దివ్యాంగుల అందరికి జూనియర్స్ (10-18సంవత్సరాలు),సీనియర్స్ (18-54 సంవత్సరాలు)విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి ఆటల పోటీలో పాల్గొనే దివ్యాంగులు (శారీరక,అంధ,బధిర,మానసిక వికలాంగులు) పుట్టిన తేది,నిర్ధారణకోసం సదరమ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డ్ జిరాక్స్‌తోపాటు కార్యాలయానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని దివ్యాంగులు,వారి కొరకు పనిచేసే స్వచ్ఛంధ సంస్థలు,దివ్యాంగుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని,ఇట్టి క్రీడా వేడుకలను విజయవంతం చేయవల్సిందిగా ఏ.డి. ఓ ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ 9640452773ద్వారాకూడా సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# నియమ, నిబద్ధతకి నిలువెత్తు రూపమే ఎన్‌సిసి : ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : నియమ, నిబద్ధతలకు నిలువెత్తు రూపమే నేషనల్ క్యాడెట్ కార్ప్స్ అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గురువారం మియాపూర్ లోని జిల్లా ప్రజా పరిషద్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎమ్మెల్యే గాంధీ,మండల విద్యాధికారి వెంకటయ్య, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరయ్యారు. ముందుగా ఎన్‌సిసిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ భారతదేశ అవసరాల దృష్ట్యా స్థాపించబడిన ఎన్‌సిసి నేడు దేశవ్యాప్తంగా 780 జిల్లాల్లో 713 జిల్లాలో విస్తరించి ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫాం ధరించిన యువజన సంస్థగా స్థిరపడిందని గాంధీ తెలిపారు. ఎన్‌సిసి విద్యార్థుల క్రమశిక్షణ, కర్తవ్యదీక్ష,నిస్వార్థ సేవలే వారి ప్రత్యేక తను చాటుతాయి, సమాజంలో వారికి గౌరవాన్ని, గుర్తింపును ఇస్తాయని అన్నారు..విద్యార్థుల శారీరక%-%మానసిక అభివృద్ధికి యోగ, కరాటే వంటి కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో నియమితంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుంధర విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వసుంధర, ఎంపీపీ ప్రధానోపాధ్యాయులు యూసఫ్, ఉపాధ్యాయులు మదన్ మోహన్, బాల్ రెడ్డి, వీణ, శ్రీలక్ష్మి, ఎన్సీసీ ఇంచార్జ్ హిమబిందు పాల్గొన్నారు. స్థానిక నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గంగాధర్, మహేందర్ ముదిరాజ్, మహమ్మద్ ఖాజా, జాకీర్, వెంకటేశ్వరరావు, సుప్రజ, చంద్రకళ, జ్యోతి, నరేష్ నాయక్, వెంకటేష్ గౌడ్, సాంబయ్య, రాజేశ్వరి, రాజు తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

## అభివృద్ధి ప్రదాతకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ప్రజానీకం



ఉప్పల్, మేజర్‌న్యూస్: ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అను నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పుట్టిన రోజు వేడుకలు మల్లాపూర్‌లోని వివిఎన్‌ఆర్ గార్డెన్ హాలులో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల ప్రజలు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాలనీ అసోసియేషన్ సభ్యులు వివిధ పార్టీల నేతల మధ్య ఘనంగా నిర్వహించారు.రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు మహిళ సోదరీమణులు, యువత, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెంగళరావు నగర్ అభివృద్ధికి కృషి : నవీన్ యాదవ్

## ఎమ్మెల్యేను కలిసిన రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : వెంగళరావునగర్ కాలనీ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని జూబ్లిహిల్స్ శాసనసభ్యులు వి.నవీన్ యాదవ్ అన్నారు. గురువారం ఏఐసీసీ జాతీయ కో-ఆర్డినేటర్ మరియు వెంగళరావు నగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఛీఫ్ అడ్వైజర్ డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎంఎల్ఎ నవీన్ యాదవ్‌ను యూసుఫ్‌గూడలో ఆయన నివాసంలో కలిసి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ కమ్యూనిటీహాల్ పనులు చాలాకాలంగా మధ్యలోనే ఆగిపోయాయని వివరించారు. త్వరలో పూర్తి అయ్యేటట్లు చర్యలు చేపడుతానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రిటైర్డ్ సూపరిండెంట్ ఆఫ్ జైల్స్ ఎం రంగారావు, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ టివి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ ఏజి ఆఫీస్ సారంగరావు, ట్రెజరర్ లక్ష్మీకాంత రావు, సభ్యులు రామయ్య, ప్రదీప్ కుమార్, కుటుంబరావు, వాసు, కాలనీ వాసులు నాగరాజు భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి

## - రాచకొండ సి పి సుధీర్ బాబు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాచకొండ సిపి సుధీర్ బాబు తెలిపారు. కమిషనరేట్ పరిధిలో రద్దీ ప్రాంతాల్లో డెకాయ్ ఆపరేషన్లలో భాగంగా మహిళలు, బాలికల ను వెంబడించి పోకిరి చేష్టలు చేసిన 110 మంది పోకిరిలను పోలీసులు పట్టుకున్నారు. గురువారం వారిని సాక్షాదారాలతో సహా కోర్టులో హాజరు పరుస్తూ, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. రాచకొండ ఉమెన్స్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో టీజర్లకు నిర్వహించిన కౌన్సిలింగ్లో సిబి మాట్లాడుతూ మహిళలను వేధించే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషారాణి మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 135 ఫిర్యాదులు అందాయని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో 15 రోజుల్లో మహిళలకు 49 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. మహిళలు వేధింపులకు గురైతే షీ టీమ్స్ ని, రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712 662111 ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావేశంలో ఏసీపీ పల్లె వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్సై, షీ టీమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి ఎక్సైజ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్ గా వై. నాగేందర్ గౌడ్ బాధ్యతలు

## డ్రగ్స్, గంజాయి అమ్మినా, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు



- బాలానగర్ మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ఎక్సైజ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్ గా వై. నాగేందర్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం నూతనంగా ఏర్పడిన కూకట్ పల్లి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టిన వై. నాగేందర్ గౌడ్ గతంలో నారాయణపేట ఎక్సైజ్ స్టేషన్లో విధులు నిర్వహించి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సమాజంలో అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలను రక్షించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రత్యేకంగా వెల్లడించారు. కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సక్రియ భాగస్వామ్యం ద్వారానే ప్రజల సహకారంతో సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా డ్రగ్స్, గంజాయి వంటింటి ఎవరైనా అమ్మిన, విక్రయించిన వారిపై ఉక్కు పాదం మోపుతాం అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్తుకు బానిస కాకుండా ఇంట్లో యువకులు ఉంటే వారిపై ఒక కన్నేసి ఉండాలన్నారు. ప్రజలందరిని కలుపుకొని డ్రగ్స్ గంజాయి పూర్తిగా నిషేధించేలాగా చూస్తామని సీఐ నాగేందర్ గౌడ్ స్పష్టం చేశారు.

# సమస్యల పరిష్కారంతోనే ప్రజల గుండెల్లో నిలిచేది



హయత్ నగర్, మేజర్ న్యూస్: సమస్యల పరిష్కారంతోనే నేతలు ప్రజల గుండెల్లో నిలుస్తారని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఆయన మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్ పరిధిలోని ప్రాంతంలో వివిధ కాలనీల్లో సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వినాయక నగర్ కాలనీలో కొనసాగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. అనంతరం ప్రగతి నగర్ కాలనీ పేస్ డోలో మిగిలి ఉన్న సిసి రోడ్డు, డ్రైనేజీ లైన్ల ను, హయత్ నగర్ దోబీ ఘాట్ వద్ద ఉన్న సమస్యలను రజక సంఘం సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ వినాయక నగర్ కాలనీలో ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లో రోడ్ల సమస్య, డ్రైనేజీ సమస్య పరిష్కరించామని తెలిపారు. ఆయా కాలనీల్లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీలా సంక్షేమ సంఘం సభ్యులు, రజక సంఘం సభ్యులు, బిజెపి నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.ఇటీవల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లడంతో, గురువారం ఆయన వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.పురాతన భూగర్భ డ్రైనేజీ పైపులైన్‌లు దెబ్బతినడం వల్ల డ్రైనేజీ నీరు నిలిచిపోవడం, ఓవర్‌ఫ్లో అవుతూ ఇళ్లలోకి చేరడం వంటి తీవ్ర సమస్యలను ప్రజలు వివరించారు. రోజువారీ జీవనంపై దీని ప్రభావం అధికంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ పైపులను ఆధునిక పైపులైన్‌లతో మార్చాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డుల పనులను పూర్తి చేయాలని ప్రజలు కోరారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వెంటనే స్పందించి అక్కడ ఉన్న అధికారులు సమస్యలను నమోదు చేసి, అవసరమైన నిధులు కేటాయించి పనులను అత్యవసరంగా చేపట్టాలని ఆదేశించారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ పైప్‌లైన్ వ్యాసాన్ని పెంచడం, లెవెలింగ్ సరిచేయడం ద్వారా కాలనీల మధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పురాతన నీటి పైపులైన్‌లను ఆధునిక సిస్టమ్‌తో మార్చి, మంచి నీటి సరఫరా కోసం కొత్త మోటార్‌లు, పంప్‌హౌస్‌లు ఏర్పాటుచేయనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.గ్రామ ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యు ఎస్ డీజీఎం నరేందర్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఈఈ శిరీష, ఏఎంఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి, ఎంటమాలజీ ఏఈ తనూజ, సీనియర్ నాయకులు అనిల్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, నందు, కృష్ణ ముదిరాజ్, కృష్ణ యాదవ్, నరేందర్ యాదవ్, శ్యామ్ యాదవ్, మహేందర్, సురేందర్, అశోక్, సురేష్, దయాకర్, తిరుపతి, దుర్గా రామ్, సతీష్ గౌడ్, శ్రీశైలం, శామ్లెట్ రాజు, గణేష్, రాజేందర్, ప్రవీణ్, ఇందిరా, శ్రీను, రాజు, యాదయ్య, గోవిందా, వాసులు, జీహెచ్ఎంసీ అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి సహా పలువురు పాల్గొన్నారు.

## వంశీ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జి. రాధారాణి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : ఇటీవల ఆరోగ్యంతో పరమపదించిన ప్రముఖ రచయిత్రి వంశీ ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జి రాధారాణి పరామర్శించి సుధా దేవి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెన్నేటి సుధాదేవి బహుముఖ ప్రజ్ఞాశాలి అని కీర్తించారు. ఆమె ప్రతేకంగా తెలుగు సామెతలపై 500 నాటికలు రాయడం తెలుగు వారికి గర్వకారణమని ప్రశంసించారు తెలుగు అకాడమీలో 3 దశాబ్దాల పైగా డిప్యూటీ డైరెక్ట్ గా పనిచేసితెలుగు భాషకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. గత 50 సంవత్సరాలుగా వంశీ ఆర్ట్ థియేటర్స్ కు సాంస్కృతిక సేవలందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమలో రాధా రాణి భర్త గాంధీ , దైవజ్ఞదర్మ, వంశీ రామరాజు , వంశీ ధర్, వంశీ కృష్ణ, తరంగిణి, జిపి ప్రసాద్, పాలగుమ్మి రాజగోపాల్, పొత్తూరి సుబ్బారావు, పి.వెంకటదాస్, రాంజీ నెల్లూరు,మేడిది రావు, రేలంగి నరసింహారావు,జలంధర చంద్రమోహన్, కళాకృష్ణ , స్మేరా రామరాజు, కళాబంధు వెంకట్రావు, కాకినాడ కృష్ణవేణి చింతలపాటి మూర్తి, కిషోర్ కుమార్, మంజుల అఖిల్, రామ సీత తదితరులు పాల్గొన్నారు.

# బలహీనులపై బలవంతుల దౌర్జన్యం నశించాలి : యేసు రత్నం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : బలహీనలపై బలవంతుల దౌర్జన్యం నశించాలని సిపిఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం అన్నారు. గురువారం సిపిఐ ఆధ్వర్యంలో ఇందిరమ్మ పేస్ 2 సందర్శించడం జరిగింది. అనంతరం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శామ్ సుందర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ పేస్ 2లో నివసిస్తున్న పేద ప్రజలను కొంత కాలంగా ప్రక్కనే వున్న కాలనీ అధ్యక్షులు పిర్యాదుల పేరుతో అనేక రకాలుగా వారిని ఇబ్బందులకు, భయభ్రాంతులకు గురించేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం, బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బలహీనల పై బలవంతులు బలప్రయోగం చేయడం సారి కాదని అన్నారు. పదే పదే రోడ్డులను వెడల్పు చేస్తున్నామనే నెపంతో అధికారులు పేద ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. కొంత మంది అధికారులు రోడ్డు వెడల్పు చేస్తున్నామని చెప్పి రోడ్డు ప్రక్కన వున్న ఒక టైలర్ డబ్బాతో చాలా కాలంగా స్థానికుల బట్టలు కూడుతూ జీవనం సాగిస్తున్నాడని, నిన్న ఏ వ్యక్తి డబ్బాను తొలగించడాన్ని వారు ఖండించారు. పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి, కుమార్, తులసి, చంద్రవతి, వెంకటేష్, లక్ష్మి, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌టెల్ డిజిటల్ మోసాలకు అడ్డుకట్ట - 'సేఫ్ సెకండ్ అకౌంట్' ప్రారంభం



జూబ్లీహిల్స్. మేజర్ న్యూస్: భారతీ ఎయిర్‌టెల్ వైస్ ఛైర్మన్ ఎండీ గోపాల్ విట్టల్, పెరుగుతున్న డిజిటల్ స్కామ్‌లు, మోసాల గురించి ఎయిర్‌టెల్ కస్టమర్లకు లేఖ రాశారు. ఫేక్ పార్సెల్ డెలివరీ కాల్స్, ఫిషింగ్ లింక్‌లు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల వంటి బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, వినియోగదారుల భద్రతకు ఎయిర్‌టెల్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆయన లేఖలో, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ యొక్క సేఫ్ సెకండ్ అకౌంట్ కాపాడటానికి రూపొందించబడిన సురక్షిత పరిష్కారం. ఈ అకౌంట్ డిజిటల్ చెల్లింపులను వారి ప్రాథమిక బ్యాంక్ అకౌంట్‌ల నుండి వేరుగా ఉంచుతుంది. మా నెట్‌వర్క్‌లో జరిగే ఏ నేరం లేదా మోసం అయినా ఎయిర్‌టెల్‌ను తీవ్రంగా బాధ పెడుతుంది. మీ భద్రత ఎల్లప్పుడూ మా అత్యంత ప్రాధాన్యతగా ఉంటుంది," అని గోపాల్ విట్టల్ అన్నారు

**సేఫ్ సెకండ్ ో అకౌంట్ ప్రత్యేకతలు:** సేఫ్ సెకండ్ అకౌంట్ ప్రధానంగా చెల్లింపుల కోసం ఉద్దేశించబడింది మరియు ఇది తక్కువ బ్యాలెన్స్ మాత్రమే కలిగి ఉండి, దానిపై వడ్డీని కూడా ఆర్జిస్తుంది. ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ క్రెడిట్‌ను అందించదు కాబట్టి, కస్టమర్‌లు ఈ అకౌంట్‌లో పెద్ద మొత్తంలో డబ్బు ఉంచాల్సిన అవసరం లేదు. ఖాతా తెరవడం: ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్ ద్వారా త్వరగా మరియు సులభంగా తెరవవచ్చు. పేమెంట్స్ బ్యాంక్ ట్యాబ్‌కు వెళ్లి, ఆధార్ మరియు పాన్ -ఆధారిత కేవైసీని పూర్తి చేసి, ఎంపిఎన్ సెట్ చేసి, లావాదేవీలను సురక్షితంగా ప్రారంభించడానికి అకౌంట్‌కు డబ్బు జమ చేయాలి. డబ్బు జమ చేయడం: ప్రాథమిక బ్యాంక్ నుండి డబ్బును బదిలీ చేయడం ద్వారా లేదా ఏదైనా ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ రిటైల్ పాయింట్ వద్ద నగదును డిపాజిట్ చేయడం ద్వారా ఈ అకౌంట్‌ను టాప్-అప్ చేయవచ్చు. లక్షలాది మంది తమ డిజిటల్ చెల్లింపులను ఆస్వాదిస్తూనే, అనధికారిక యాక్సెస్ మరియు మోసం నుండి తమ ఆర్థిక పరిస్థితిని కాపాడుకోవడానికి ఈ సేవ సహాయపడుతుంది.

## ఐటీ కారిడార్ ట్రాఫిక్ మెరుగుదలపై సైబరాబాద్ -జీహెచ్ఎంసీ అధికారుల సమీక్ష సమావేశం



మాదాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి%-%చార్మినార్ జోన్ల మధ్య సంయుక్త సమన్వయ సమావేశం గురువారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో జరిగింది.ఈ సమావేశంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డా. గజరావు భూపాల్, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోన్ కమిషనర్ హేమంత్ భోర?డే, జాయింట్ కమిషనర్ వి. ప్రశాంతి, ప్రాజెక్ట్ ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.ఐటీ కారిడార్ పరిధిలో ట్రాఫిక్ సమస్య, పాదచారుల భద్రత, నీటిముంపు సమస్యలు, రోడ్ల అభివృద్ధి, సిగ్నల్ వ్యవస్థ మెరుగుదల పై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రధాన జంక్షన్ల వద్ద అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, ఫుట్‌పాత్‌లు నిర్మించడం, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వేగవంతం చేయడం, డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు.అదేవిధంగా పాదచారులు, ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్లు, రక్షిత క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే కెఎన్‌ఆర్ ప్రాజెక్టుల కారణంగా ఐఐటి జంక్షన్ వద్ద ట్రాఫిక్‌పై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని అధికారులు సూచించారు.ఈ సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ లు రంజన్ రతన్ కుమార్, ఏసీపీలు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే మాధవరం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : దీక్షా దివస్‌ను విజయవంతం చేయాడంతో పాటు నేటి తరానికి దాని ప్రాముఖ్యతను తెలియజేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయములో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతులు మీదుగా బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యములో ఈనెల 29న దీక్షా దివాస్ సందర్భంగా పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం కేసీఆర్ సారథ్యంలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపించామన్నారు. ఈ కార్యక్రమములో చైతన్య యాదవ్, మహేష్ హుడ్జి, యశ్వంత్ కుమార్, జాన్ మోన్స్ అనిల్ యాదవ్, జిల్లా అక్షయ్, అఖిల్ యాదవ్, సూర్య, దుర్గ, డిలేశ్వర్, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మాధవరం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మినర్వా గార్డెన్స్ సరూర్నగర్ చంపాపేట్ లో ముద్దం వారి వివాహ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవంలో పలు పార్టీల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, 119 డివిజన్ సీనియర్ నాయకులు కె జంగయ్య, జి కృష్ణ యాదవ్, మహేందర్ యాదవ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : అర్.కే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గురువారం పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం కాజిపల్లిలో ఆర్.కే ఫౌండేషన్, ఆర్.వి.ఎం ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రతిఒక్కరు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆర్.కే ఫౌండేషన్, ఆర్.వి.ఎం ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ కోలన్ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల నవీన్, దుండిగల్ మునిసిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, అర్కల అనంత స్వామి ముదిరాజ్, మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ రమాకాంత్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ, వారికి అవసరానికి అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్ కాలనీలలో జిమ్ పరికరాలను పరిశీలించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని కాలనీల వాసుల సౌకర్యార్థం పలు కాలనీలలో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోటి 55 లక్షల రూపాయల నిధులతో జిమ్ పరికరాలను మంజూరు చేయించారని బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గురువారం కాలనీల వాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్, వైదేహినగర్ నార్త్, విజయపురి ఫేస్–2, అనంతవేణినగర్ కాలనీలలో జిమ్ పరికరాలను ఆయన పరిశీలించారు. మరో రెండు, మూడు నెలల్లో వెంకటేశ్వర కాలనీ, భవానీ ఎన్‌క్లెవ్, గౌతమినగర్, బ్యాంక్ కాలనీ, గాయత్రినగర్ ఫేస్ –2లలో కూడా జిమ్ పరికరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెడినగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, సెక్రటరీ శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షులు వెంకట్‌రమణ, ఇసి మెంబర్ భాస్కర్‌గౌడ్, కాలనీ వాసులు గోపాల్‌రావు, శ్యామ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి ఆశీస్సులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): మాడ్గుల మండలం దొడ్లపహాడ్ గ్రామానికి చెందిన సిద్దమోని కృష్ణయ్యగౌడ్, అలివేలు దంపతుల కుమారుడు, ఎల్ఐసి వెంకటయ్యగౌడ్ మేనల్లుడు సిద్దమోని శివరాజ్‌గౌడ్ నిశ్చితార్థం కావేరితో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ జడ్‌పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, రేషన్‌డీలర్ల సంఘం మండల అధ్యక్షులు కాస సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు సిద్దమోని శివప్రసాద్‌గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట అప్పారెడ్డిపల్లి, దొడ్లపహాడ్ , వివిధ గ్రామాల నాయకులు విఠల్‌రెడ్డి, కాస వెంకటయ్య, గునిగంటి నర్సింహ్మ, దేరంగుల శివ, ఉడుతల సత్యం, పల్లేటి శ్రీకాంత్, గునిగంటి మహేష్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పదునెట్టంబడి మహా పడిపూజ

### ▶▶ భారీ సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

### ▶▶ అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన కొత్తగూడ







కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): కలియుగ ప్రత్యక్ష దైవం హరిహరుల తనయుడు అయ్యప్పస్వామి పదునెట్టంబడి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. కందుకూరు మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన సాధ నాగేశ్వర్‌రెడ్డి 18 సార్లు అయ్యప్ప మాలాధారణ పూర్తి చేసకున్న సందర్భంగా గురువారం గురుస్వామి సాధ మల్లారెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీ చంద్రమోహన్ నాయర్ గురుస్వామి అమృతహస్తాలతో 18 వ మెట్టు పూజలో భాగంగా అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్ల పూలమాలలతో అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలకు పూజలు చేశారు. స్వాములు శరణు ఘోషల మధ్య జంగిరెడ్డి భజన మండలి ఆద్వర్యంలో భజన కీర్తనలు పాడుతూ ప్రత్యే పడిపూజ చేశారు. పూజ ప్రాంతమంత అయ్యప్ప నామ స్మరణతో మారుమ్రోగింది. పూజలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కిట్టు గురుస్వామి, పీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి,పలు ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు తరలివచ్చారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం,మేజర్‌న్యూస్( నవంబరు 27): స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని రంగారెడ్డి బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ ,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్జీ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురువారం బీజేపీ కార్యాలయంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సోతర్ల సుదర్శన్ యాదవ్ ఆధ్వర్యంలో అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఆవులకాడి మహేష్ బీజేపీ పార్టీలో చేరారు. మహేశ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గల ప్రజలకు సమాన్యాయం చేసి దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అట్టడు ప్రజలకు అందేల చూస్తున్నారని తెలిపారు.ఎక్కడ ఎన్నికలు జరిగిన బీజేపీ విజయం సాధిస్తుందనిదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి : ఎంపీడీవో బాలశంకర్

మంచాల, మేజర్ న్యూస్ ( నవంబర్ 27) : స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఎంపీడీవో బాలశంకర్ కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ఎంవివి ప్రసాద్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాపంచాయతీ ఎన్నికల కోడ్ పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ నియమావళి నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పలు విషయాలను వివరించారు. మండలంలో డిసెంబర్ 17న నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికలకు 9 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1,ఆరుట్ల, 2, చెన్నారెడ్డి గూడ, 3, చిత్తాపూర్,4, మంచాల, 5, జాపాల, 6, ఆగపల్లి, 7, రంగాపూర్, 8, బోడకొండ, 9, లోయపల్లి

## ఎంపీని కలిసిన చేవెళ్ల బీజేపీ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ఃఇటీవల గుండె శాస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గురువారం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం ,బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం త్వరగా కోలుకుని ప్రజాసమస్యలపై ప్రశ్నించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఎంపీని కలిసిన వారిలో బీజేపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, జయశంకర్‌గౌడ్, కృష్ణారెడ్డి, పాగ వెంకటేశ్, పత్తి సత్యనారాయణ, కృష్ణ, చీర శ్రీనివాస్, ఆశోక్, గణేష్, భీంరెడ్డి, రఘు, జయసింహారెడ్డి, అల్లాడ అభిషేక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రకటనలు, నేమ్ బోర్డుల అనుమతులు ఇక సర్కిల్ స్థాయిలోనే

- జిహెచ్ఎంసి కీలక నిర్ణయం
- సంబంధిత సర్కిల్ డిప్యూటీ కమిషనర్
- విధానం: పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే
- జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ వెల్లడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వాణిజ్య, వ్యాపార సంస్థలకు శుభవార్త. ప్రకటనలు , నేమ్ బోర్డుల ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల జారీ ప్రక్రియను మరింత సులభతరం, వేగవంతం చేస్తూ జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. పరిపాలనా సౌలభ్యం కోసం ఈ అనుమతుల జారీ ప్రక్రియను వికేంద్రీకరిస్తున్నట్లు ప్రకటించింది. వికేంద్రీకరణ: గతంలో కేవలం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం లో మాత్రమే లభించే ఈ అనుమతులు, ఇకపై ఆయా సర్కిల్ కార్యాలయాల్లోనే మంజూరు చేయబడతాయి. పౌరులకు, వ్యాపారులకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. లి ఎవరిని సంప్రదించాలి?: నేమ్ బోర్డులు, సైన్‌బోర్డుల ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల కోసం ప్రకటనకర్తలు ఇకపై నేరుగా సంబంధిత సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను సంప్ర´దించవచ్చు. అనుమతుల ప్రక్రియలో పారదర్శకత కోసం దరఖాస్తులన్నీ తప్పనిసరిగా ఆన్‌లైన్ విధానంలోనే సమర్పించాలని అధికారులు స్పష్టం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కోరారు. ∩ అధికారిక వెబ్‌సైట్: https://advt.ghmc.gov.in/ వ్యాపారులు మరియు ప్రకటనకర్తలు ఈ నూతన విధానాన్ని సద్వినియోగం చేసుకుని, సులభంగా అనుమతులు పొందాలని జీహెచ్ఎంసీ విజ్ఞప్తి చేసింది.

## సిసిటివి కెమెరాల నెట్‌వర్క్ బలోపేతానికి ఐస్ నిఘా నేత్రాలకోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు–నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనార్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలోని సి.సి.టి.వి. కెమెరా నేట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసేందుకు అడ్వాన్స్‌డ్ సిటీ సర్వైలెన్స్ గ్రిడ్ మేనేజ్‌మెంట్ ప్రోటోకాల్ అనే నూతన వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పేర్కొన్నారు. ఏంపవరింగ్ యూవర్ ఏవరీడే సేఫ్ట్ బృందాలను ఏర్పాటు చేసినట్లు,సిసిటివిల వ్యవస్థను మరింత విస్తరించి,అవి నిరంతరం సజావుగా పనిచేసేలా చూడడం,వీటినిర్వహణ చర్యలను ఈ బృందాలు చేపడతాయన్నారు. బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని టిజిఐసిసి ఆడిటోరియంలో గురువారం అడ్వాన్స్‌డ్ సిటీ సర్వైలెన్స్ గ్రిడ్ మేనేజ్‌మెంట్ ప్రోటోకాల్‌తోపాటు ఐస్ బృందాలను నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా నగర పోలీసు ఉన్నతాధికారులతోకల్సి ప్రత్యేక లోగోను ఆవిష్కరించి, ఐస్ బృందాలకు రిపేర్ కిట్‌లను అందజేశారు. అదేవిధంగా వారికి కేటాయించిన నూతన వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రస్తుతం 16వేలకు పైగా వీధ సిసిటివి కెమెరాలు నగర పోలీస్ ఆధ్వర్యంలో ఉన్నాయని,50వేలకుపైగా కమ్యూనిటీ,ప్రైవేట్ ఫీడ్లు కొనసాగుతున్నాయని,మరో లక్షకుపైగా నేను సైతం సిసిటివి కెమెరాలున్నాయన్నారు. అదనంగా మరో బాడీ–వోర్న్ కెమెరాలు,త్వరలో ప్రవేశపెట్టబోయే పోలీస్ డ్రోన్లువంటి ఆధునీక పరికరాలుకూడా ఈ నేట్ వర్క్‌లో భాగస్వామ్యం అవుతున్నాయన్నారు. విస్తృత వ్యవస్థను సమర్థంగా నిర్వహించేందుకు సాంకేతికత ప్రమాణికరణ,అంతర్గత మరమ్మతు సామర్థ్యం,స్థిరమైన కార్యచరణ నమూనాలను లక్ష్యంగా పెట్టుకుని ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఐస్ వ్యవస్థలో పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు,టెక్నాలజీ డ్యూ డిలిజెన్స్ టీమ్ పరికరాలకు కనీస ప్రమాణాలు నిర్ధారించడం,ఇన్నోవేషన్ హాబ్‌లు,ప్రధాన టెక్ సంస్థలతో కల్సి నూతన పరిష్కారాలను ఆన్వేషించడం వంటి పనులు చేపడుతుందన్నారు. కెమెరార సపోర్ట్ కాల్ సెంటర్‌ద్వారా ఫిల్డ్ ఆపరేషన్లకు మద్ధతుగా లోపాలను సరిచేయడం,నష్ట నివారణ,సర్వీస్ టికెట్ జనరేషన్–క్లోజర్‌వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తుందన్నారు. ఐస్ ఫీల్డ్ టీమ్స్ ప్రతి జోన్‌కు రెండు ప్రత్యేక సిసిటివి టెక్నిషియన్ బృందాలు పనిచేస్తాయని,లోపం గుర్తించిన వెంటనే కేసు ఫిల్డ్ టీమ్‌కి వెళ్ళుతుందన,ఈ బృందాలు అత్యవసర బ్రేక్‌డౌన్‌లకు స్పందించి సిసిటివి మౌళిక సదుపాయాలను పునరుద్ధరిస్తాయన్నారు. రేడియో ఫ్రీక్వేన్సీ ఐడెంటిఫికేషన్ ఆధారంగా ట్యాగింగ్, వ్యవస్థీకృత ఇన్వేంటరి ప్లానింగ్,విలువైన స్పేర్ పార్ట్స్ నిర్వహణద్వారా ఫీల్డ్ బృందాలకు బలమైన లాజిస్టికల్ మద్ధతు ఇస్తుందన్నారు. ప్రధాన భాగాల సాంకేతిక తనిఖీలు,ఇన్ హౌస్ రిపేర్లు,లతో కల్సి వారంటీ ఆధారిత భర్తీలు నిర్వహిస్తుందన్నారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్‌తో అనుసంధానమై ఆడాప్ట్ ఏ కెమెరా,షేర్ ఏ లివ్ ఫీడ్ వంటి ప్రచారాలను నిర్వహిస్తూ కమ్యూనిటీ,కార్పొరేట్ భాగస్వామ్యాలను విస్తరించేందుకు సి.ఎస్.ఆర్.డెస్క్ ప్రత్యేక పాత్రను పోషిస్తుందన్నారు. డేటా అనలిటిక్స్ టీమ్ రియల్ టైమ్ డాష్ బోర్డులు రూపొందించడం,డేటా ఆధారిత నిర్ణయాలకు మద్ధతు ఇవ్వడం, కాల్ సెంటర్ టెలిఫోనీ–వర్క్ ఫ్లోలను పర్యవేక్షించడం వంటి వాటిని ఈ టీమ్ నిర్వహిస్తుందన్నారు. పరిశీలన కార్యకలాపాలను రియాక్టివ్ నుంచి ప్రొయాక్టివ్ స్థాయికి తీసుకెళ్ళడంలో ఇది ఎంతో కీలక పాత్రను పోషిస్తుందన్నారు. టెక్నాలజీ డ్యూ డిలిజెన్స్,వేగవంతమైన ఫీల్డ్ స్పందన,బలమైన లాజిస్టిక్స్,అనలిటికల్ ఇంటెలిజెన్స్,సహకార ఫండింగ్ మోడల్,ఇవన్నీ నగరంలో సిసిటివి నిర్వహణ విధానాన్ని పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్ళుతుందన్నా. ప్రతి జోన్‌లో రెండు ఐస్ టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని,ప్రతి సిసిటవి సమస్యను ఇది పరిష్కరిస్తాయని,ప్రజలందరూ స్వచ్ఛంధంగా ముందుకువచ్చి సిసిటివి కెమెరాలను దానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సి.ఎస్.ఆర్.లో భాగంగా క్రిష్టియన్ లీడర్స్ ఫోరం ఇచ్చిన నాలుగు లక్షల చెక్కును సి.సి. వి.సి.సజ్జనర్ ప్రత్యేకంగా సెంట్రల్ జోన్ డి.సి.పి. శిల్పవల్లీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సి.పి.ఎం. శ్రీనివాసులు,డి.సి.పి.లు కె. ఆపూర్వరావు, శ్వేత,ఎస్.రాశ్మి పెరుమల్,కె. శిల్పవల్లీ, సి.రూపేశ్,కె. కిరణ్ ప్రభాకర్, బి. బాలస్వామి,జి.చంద్రమోహన్,సిహెచ్. శ్రీనివాస్,వి. అరవింద్ బాబు,పి. లావణ్య నాయక్ జాదవ్‌తోపాటు నగర పోలీస్ కమీషనరేట్‌లోని అన్ని జోన్ల అదనపు డి.సి.పి.లు,అన్ని డివిజన్ల ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పల్గుతాండ గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధే లక్ష్యం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పేదల అభ్యున్నతిని కాంక్షించి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తున్నదని మాడ్గుల మండలం పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండ మహిళా కాంగ్రెస్ నాయకురాలు జరావత్ శారదలాలునాయక్ తెలిపారు. పల్గుతాండ గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధిని కాంక్షించి డిసెంబర్ 17న జరుగనున్న గ్రామ పంచాయతి ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, గ్రామపంచాయతి ప్రజల అండదండలతో తాను సర్పంచ్ అభ్యర్థినిగా బరిలో ఉంటున్నట్లు ఆమె వివరించారు. ఈ మేరకు గురువారం తన భర్త మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జరావత్ లాలునాయక్‌తో కలిసి ఆమె మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రజలంతా తనను ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందిపడుతున్న పడమటితాండ, జంగ´వాల్య తాండలకు ఎమ్మెల్యే, ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌ల సహకారంతో బిటిరోడ్డు నిర్మాణం పూర్తి చేయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు, ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తానని జరావత్ శారద వివరించారు.

# సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించాలి




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ఃరైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించాలని నిపుణులు హేమాద్రి, తులసి అన్నారు. గురువారం నారాయణదాస్‌గూడ గ్రామంలోని రైతులకు వెల్స్పన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించి వ్యవసాయం సాగుచేస్తే నేల ఆరోగ్యం, పెరుగుదల తేగుళ్ల నిర్వహణలో, సేంద్రియ ధృవీకరణ విధానం మార్కెటింగ్ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి, స్నేహపూర్వక పద్ధతులను అవలంభించడం వల్ల రైతులకు మంచి ఆదాయం, సుస్థిరమైన వ్యవసాయం సాధించవచ్చన్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించడం వల్ల పర్యవరణ పరిరక్షణ, దిగబడుల ఖర్చు తగ్గింపు, ఉత్పత్తుల నాణ్యత పెరిగి అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈసమావేశంలో రైతులు, వెల్స్పన్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధనపు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 27)ఃచేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల వార్డుకు సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ అన్నారు. గురువారం ఊరెళ్ల గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్య, వికారాబాద్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. పాఠశాలలు, కళాశాలలు ముగిసే సమయానికి చేవెళ్ల నుంచి ఊరెళ్లకు తిరుగు ప్రయాణానికి బస్సు సౌకర్యం లేన్నందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, ఆర్టీసీ అధికారులను కోరగా అయన స్పందిస్తూ సాయంత్రంవేళలల్లో ఆదనపు బస్సు సర్వీసులు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విఠలయ్య, గ్రామస్తులు గాంధీ, రవి తదితరులు ఉన్నారు.

## చేగూర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన శంషాబాద్ డిసిపి



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 27): నందిగామ మండలం చేగూర్ నామినేషన్ కేంద్రాన్ని గురువారం శంషాబాద్ డిసిపి రాజేష్ సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్లు దాఖలుకు వసతుల కల్పన, భద్రతా ఏర్పాట్ల గురించి ఏసిపి శ్రీకాంత్‌గౌడ్, సి.ఐ ప్రసాద్‌లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు పోలీసుశాఖ పకడ్బందీ చర్యలు చేపట్టాలని డిసిపి సూచించారు. అదేవిధంగా నామినేషన్ కేంద్రంలోని అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిసిపి సందర్శన సమయంలో నామినేషన్ కేంద్రం వద్ద స్థానిక నాయకులు మంకాల శ్రీశైలం, ధరూరు సతీష్ పటిల్ తదితరులు ఉన్నారు.